**బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచాడు**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. కరీంనగర్‌లో బండి సంజయ్ విజయం దొంగ ఓట్లతోనే సాధ్యమైందని, తెలంగాణలోని మిగతా బీజేపీ ఎంపీల గెలుపుపైనా తమకు అనుమానాలున్నాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కరీంనగర్ జిల్లాలో చేపట్టిన జనహిత యాత్రలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక




సూర్యాపేట | సోమవారం | 26-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:158 | పేజీలు: 4 | వెల: రూ.1/-

మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన

## వాయిదా

- రేపటికి వాయిదా వేసినట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటన
- కాల్ లెటర్ల ప్రక్రియ ఆలస్యం కావడంతో సర్టిఫికెట్ల పరిశీలన వాయిదా
- ఈ రోజు ఉదయం నుంచి అభ్యర్థుల లాగిన్‌లో కాల్ లెటర్లు



**అమరావతి,ఆగస్టు25,(నిజం చెపుతాం)**
ఏపీ మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ రోజు నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా.. దీన్ని రేపటికి వాయిదా వేసినట్లు పాఠశాల విద్యాశాఖ ఆదివారం రాత్రి ప్రకటించింది. ఇక, ఇప్పటికే డీఎస్సీ మెరిట్ జాబితాను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. డీఎస్సీలో వచ్చిన స్కోర్‌తో పాటు అర్హులైన వారందరికీ ర్యాంకులు కేటాయించారు. రిజర్వేషన్లు, స్థానికత ఆధారంగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం కాల్‌లెటర్లు జారీచేయాల్సి ఉంటుంది.

దేశానికి అతిపెద్ద సంపద

# యువతే...

- ఉస్మానియా యూనివర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయ పదం..
- ఎన్నో ఉద్యమాలు, పోరాటాలకు ఓయూ వేదిక..
- ఓయూకి గొప్ప చరిత్ర ఉంది..
- ఉస్మానియా విద్యార్థిగా రాజకీయాల్లో జైపాల్ రెడ్డి.
- జార్జిరెడ్డి, ఓ గద్దర్‌ను అందించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసోమవారం నాడు ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ. 90 కోట్లతో నిర్మించిన భవనాలు ప్రారంభించారు. ఉస్మానియా వర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా వర్సిటీ, తెలంగాణ అవిభక్త కవలు లాంటివన్నారు. ఉస్మానియాలో వర్సిటీలో పర్యటించాలని వీసీ ఆహ్వానించారని సీఎం తెలిపారు. ఓయూలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని కోరారని చెప్పారు. పీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారేనని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా.. ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయే అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియా వర్సిటీయేనని పేర్కొన్నారు. యాదయ్య.. తెలంగాణ సాధన కోసం అమరులయ్యారని తెలిపారు. ఉస్మానియా వర్సిటీ ఐపీఎస్, ఐఏఎస్ లను అందించిందన్నారు. ఉస్మానియా వర్సిటీకి గొప్ప చరిత్ర ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం వందేళ్లలో ఓయూకు వీసీగా దళితుడిని నియమించిందని చెప్పారు. గత పాలకులు కుట్రపూరితంగా ఓయూను నిర్వీర్యం చేయాలని చూశారని ఆరోపించారు. ఉస్మానియా వర్సిటీలో చదువుకున్న వారికి చాలా అవకాశాలు వచ్చాయని తెలిపారు. యువ నాయకత్వం దేశానికి అవసరం ఉందన్నారు.దేశానికి అతిపెద్ద సంపద యువతే అన్నారు. ఉస్మానియా వర్సిటీలో చదువులకే కాకుండా పరిశోధనలకు వేదిక కావాలని ఆకాంక్షించారు. పాఠశాలలు, కళాశాలలను గంజాయి పట్టి పీడిస్తున్నాయని చెప్పిన సీఎం సమాజంలో గంజాయి, డ్రగ్స్ విస్తరించిందని తెలిపారు.

చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే

## ప్రధాన లక్ష్యం

- అమెరికా 50 శాతం సుంకాలు...
- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు



హైదరాబాద్,ఆగస్టు25,(నిజం చెపుతాం) భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది.అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఘోర రోడ్డు

## ప్రమాదం

**- 8 మంది దుర్మరణం**

- యాత్రికుల ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టిన కంటైనర్
- ఘటనలో 8 మంది భక్తులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి
- మరో 43 మందికి తీవ్ర గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం





ఆగస్టు25,(నిజం చెపుతాం) ఉత్తరప్రదేశ్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న ఒక ట్రాక్టర్ ట్రాలీని వెనుక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ ట్రక్కు బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారి, ఇద్దరు మహిళలతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, మరో 43 మంది తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్ జిల్లా రాఫత్‌పూర్ గ్రామానికి చెందిన సుమారు 61 మంది యాత్రికులు ఒక ట్రాక్టర్ ట్రాలీలో రాజస్థాన్‌లోని జహర్‌పీర్ (గోగాజీ) పుణ్యక్షేత్రానికి బయలుదేరారు.

రాజస్థాన్ లో రాత్రికి రాత్రే ఏర్పడ్డ

## జలపాతం

- కుండపోత వర్షాలతో ఎడారి రాష్ట్రం అతలాకుతలం
- సవాయ్ మాధోపూర్ జిల్లాలో భారీ విధ్వంసం
- వరదలకు జలపాతాన్ని తలపించేలా 2 కి.మీ. మేర భారీ గుంత



ఉద్రిక్తతల మధ్య భారత్

## మానవత్వం

- పాకిస్తాన్‌కు వరద హెచ్చరికలు జారీ చేసిన భారత్
- జమ్మూలోని తావి నదికి భారీ వరద ముప్పుపై సమాచారం
- దౌత్య కార్యాలయం ద్వారా ఇస్లామాబాద్‌ను అప్రమత్తం చేసిన న్యూఢిల్లీ



న్యూఢిల్లీ,ఆగస్టు25,(నిజం చెపుతాం) పాకిస్థాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, భారత ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించింది. జమ్మూలోని తావి నదికి భారీ వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌ను అప్రమత్తం చేసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు అత్యంత క్లిష్టంగా ఉన్న తరుణంలో, దౌత్య మార్గాల ద్వారా ఈ సమాచారాన్ని అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

దమ్ముంటే దొంగ ఓట్ల

## లెక్క తేల్చండి



02

- కాంగ్రెస్‌కు డీకే అరుణ సవాల్
- తెలంగాణలో దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీల గెలిచారన్న టీపీసీసీ అధ్యక్షుడు

అనారోగ్యం కారణంగా ధన్ ఖడ్

## రాజీనామా

- ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేసిన కేంద్ర హోంమంత్రి
- సభలో ప్రధానికి, మంత్రులకు అందరికీ ఆయన ధన్యవాదాలు చెప్పారన్న షా
- జగ్ దీప్ ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశాని ఆరోపణలు..



న్యూఢీల్లీ,ఆగస్టు25,(నిజం చెపుతాం) మాజీ ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. ధన్ ఖడ్ తో బలవంతంగా రాజీనామా చేయించారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్ష నాయకులు మరో సంచలన ఆరోపణ చేశారు. ధన్ ఖడ్ ను హౌస్ అరెస్ట్ చేశారని, అందుకే ఆయన బయట కనిపించడంలేదని ఆరోపించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత ఇప్పటి వరకూ ధన్ ఖడ్ బయట ఎక్కడా కనిపించలేదని గుర్తుచేశారు.

రఘురామకృష్ణరాజుకు సుప్రీంకోర్టులో

## భారీ ఊరట

- కానిస్టేబుల్ ఫరూక్ బాషా దాడి కేసులో రఘురామకు ఊరట
- రఘురామపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- కేసును కొనసాగించలేనని అఫిడవిట్ దాఖలు చేసిన బాషా



**ఆగస్టు25,(నిజం చెపుతాం)**
ఉండి టీడీపీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కానిస్టేబుల్ పై దాడి కేసుకు సంబంధించి దాఖలైన ఎఫ్ఐఆర్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసును ముందుకు తీసుకెళ్లడం తనకు ఇష్టం లేదని స్వయంగా సదరు కానిస్టేబుల్ ఫరూక్ బాషా అఫిడవిట్ దాఖలు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణ సందర్భంగా, కానిస్టేబుల్ ఫరూక్ బాషా తరపు న్యాయవాది కీలక వాదనలు వినిపించారు.బాషా పనిచేస్తున్న ప్రాంతానికి, హైదరాబాద్‌కు దాదాపు 400 కిలోమీటర్ల దూరం ఉందని, ఈ కారణంగా కేసును కొనసాగించడం కష్టంగా ఉందని కోర్టుకు తెలిపారు.

ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి

# నోటిఫికేషన్


- రాష్ట్రవ్యాప్తంగా 1,623 స్పెషలిస్ట్ వైద్యుల భర్తీ
- ఒకటిరెండు రోజుల్లో నోటిఫికేషన్
- ఇప్పటికే కొనసాగుతున్న 6,928 పోస్టుల భర్తీ ప్రక్రియ



హైదరాబాద్, ఆగస్టు 21 : వైద్యారోగ్యశాఖ పరిధిలో 1,623 మంది స్పెషలిస్ట్ వైద్యుల భర్తీకి రాష్ట్రప్రభుత్వం సిద్ధమవుతున్నది. దీనికి సంబం ధించిన నోటిఫికేషన్ ఒకటి రెండు రోజు ల్లో విడుదల కానున్నది. భర్తీకి సంబంధించి ఇప్పటికే వైద్యారోగ్యశాఖ కసరత్తు పూర్తి చేసింది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేయ నున్నది. వైద్యారోగ్య శాఖలో ఇప్పటికే 8 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ప్రభుత్వం.. తాజాగా స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులనూ భర్తీ చేయాలనే నిర్ణయం తీసుకున్నది.ఇప్పటివరకు భర్తీ చేసిన, ఇప్పుడు కొనసాగుతున్న భర్తీ ప్రక్రియ, రానున్న నోటిఫి కేషన్‌తో వైద్యారోగ్యశాఖలో ప్రభుత్వం 16 వేల పోస్టులు భర్తీ చేసినట్లవుతుంది. తెలంగాణ వచ్చిన నాటి నుంచి వైద్యారోగ్యశా ఖలో ఇంత మొత్తంలో ఉద్యోగాల భర్తీ జరగడం ఇదే తొలిసారి.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులు దరఖాస్తుల చేసుకోవాలి

**- తహసీల్దార్- హన్మంతు శ్రీనివాస్ గౌడ్**



డిండి ఆగస్టు 25, (నిజంచెపుతాం):జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని డిండి మండల తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ సందర్భముగా కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం , వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం ,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని తహసీల్దార్ తెలిపారు.డిండి మండలములోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారికి పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. ఈ పథకం కింద మండలములో గల అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఎంపీడీవోలు, ఏపీఎంలు, పంచాయతి కార్యదర్శులు కృషి చేయాలని ,ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపైపర్యవేక్షించాలన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,పంచాయతి కార్యదర్శులు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు, సమావేశం నిర్వహించాలని తెలిపారు వారములోపు దరఖాస్తులన్నింటిని తహసీల్దార్ కార్యాలయములో పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకుసమర్పింస్తామని ,ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపింస్తారని, మరియు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. గ్రామ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు.

# చౌటుప్పల్ మండల కేంద్రంలో బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం





చౌటుప్పల్,ఆగస్టు25(నిజం చెపుతాం): చౌటుప్పల మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి,నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన,నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,దూడల బిక్షం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,చినుకుని మల్లేశం యాదవ్,ములుగు వెంకటేశం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,రమణగోని శంకర్,మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,ఆలే చిరంజీవి,కాయితి రమేష్ గౌడ్,దుర్గా కృష్ణ,యాస అశోక్ రెడ్డి,పబ్బతి శేఖర్ గౌడ్,పుట్టపర్తిని బాలరత్నం,నాటి మల్లేష్ గౌడ్,పర్నే శ్రీనివాస్ రెడ్డి,పి.శ్రీనివాస్ చారి,బర్మ నాగరాణి,నూనె మాధవి,దిండు భాస్కర్ గౌడ్,కట్ట కృష్ణ,మునగాల తిరుపతిరెడ్డి,వనం సత్యనారాయణ,బద్దం రవీందర్ గౌడ్,కోయడ స్వామి గౌడ్,అల్మాస్పేట గౌతమ్,బోయ సంజీవ,తంగేళ్ల వెంకటేశం,తాటి శ్రీనివాస్,మునుకుంట్ల వెంకటేశం గౌడ్,నూనె సహదేవ్,రాధారం సత్తయ్య,లగోని పాండు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి కిరాణం,జనరల్ స్టోర్ ను ప్రారంభించిన బిజెపి నాయకులు



**- మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి**

చౌటుప్పల్,ఆగస్టు25 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం పారిశ్రామికంగా,ఆర్థికంగా ఎదుగుతున్న చౌటుప్పల్ పట్టణంలో ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందించేందుకు కిరాణం,డ్రై ఫ్రూట్స్,కాస్మెటిక్స్,రైస్ మొదలైనవి సరసమైన ధరలకు అందించే విధంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ లక్ష్మీ గణపతి కిరాణం మరియు జనరల్ స్టోర్ ను సోమవారం భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా షాపు యజమానులు వనం ధనుజయ్య,హరికృష్ణ లను నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో దూడల బిక్ష గౌడ్,రమణగోని శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు శాగా చెంద్ర శేఖర్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పోలోజు శ్రీధర్ బాబు,బాల్యం వెంకట చలపతి, గుజ్జుల సురేందర్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,దాసోజు బిక్షమాచారి,ఉడుగు యాదయ్యగౌడ్, మరియు మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్,మున్సిపాలిటీ అధ్యక్షులు కడారి కల్పన-ఐలయ్య యాదవ్,ఉడుగు వెంకటేశం గౌడ్, మార్కొండేయ దేవాలయం అధ్యక్షులు గోశిక నరసింహం,ధర్మకర్త బడుగు శ్రీరాములు,ఉడుగు మల్లేశం, గుర్రం నర్సమ్మ,అనమోని గోవింద్,దిండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన..

**- సీజనల్ వ్యాధులతో వృద్దులు , పిల్లలు,గ్రామ ప్రజలు బాధపడుతున్న పట్టించుకోని అధికారులు. -ఎనమల్ల నవీన్**



డిండి ఆగస్టు 25,(నిజంచెపుతాం):డిండి మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామంలో గత సంవత్సరము నిర్మాణము పూర్తయినటువంటి పల్లె దవాఖాననువెంటనేప్రారంభించాలి. ఈ కార్యక్రమానికి ఏ ఐ వై ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ముఖ్యతిధిగా పాల్గొని మాట్లాడుతూ డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సబ్ సెంటర్ గా ఉన్నటువంటి తవక్లాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానసంవత్సరం కావస్తున్న ఓపెనింగ్ కి నోచుకోవడం లేదు. సీజనల్ వ్యాధులతో గ్రామస్తులు పట్టణాలకు వెళ్లలేక వృద్దులు చాలా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే పల్లె దావకానాన్ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. లేనియెడల మండల వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని వారన్నారు.ఈ కార్యక్రంలో ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, ఏ ఐ వై ఎఫ్ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నల్లబోతుల మహేష్,గోద మహేష్,కోశాధికారి ఎం డీ షమీద్,సహాయ కార్యదర్శి ఎం డీ ఆదిల్,నూనె మల్లేష్,యాతం సైదులు,గంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేపల సింగారం గ్రామములో దొంగల బీభత్సం

హుజూర్ నగర్ మండలం ఆగస్టు 25 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామపంచాయతీ పరిధిలో నిన్న రాత్రి దొంగతనాలు జరిగినది మఠంపల్లి మెళ్లచెరువు కాలా పరిధిలో కలవ కట్టమీద గల మోటార్లకు కేబుల్ వైర్లు నిన్న రాత్రి దొంగతనం జరిగినది ఈ దొంగతనములో సుమారు లక్షల 50 వేలకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు వివరాలకు వెళ్తే వేపల సింగారం గ్రామ పరిధిలో గల కర్ణ ఓబుల్ రెడ్డి కర్ణ సిలువరెడ్డి 3 3 చిన్న గోపిరెడ్డి మాసిరెడ్డి భద్రారెడ్డి తదితరులు కరెంటు వేరులను రాత్రి టైములో దొంగతనం చేయడం జరిగినది ఇంతకుముందు అవతల కాల్వకట్లు ఉన్న రైతులు మోటర్లు కట్ చేసినారు దొంగతనం వల్ల రైతులకు పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయి ఇప్పటికైనా పోలీసు వారు రాత్రి వేళలో గస్తీ తిరిగి ఆ దొంగలలో పట్టుకునే విధంగా సహాయం చేయగలరని కాలు కట్టబడి రైతులు వాపోతున్నారు కావున మునుముందు ఇటువంటి దొంగతనాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నాను

# వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా

**- ఒకేషనల్ కళాశాలని సీల్ చేయవలసిందిగా డిమాండ్- బలముల ప్రేమ్ కుమార్‌లి**



డిండి ఆగస్టు 25, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రము నందు శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ చదువుతున్న ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల జీవితాలల నిర్లక్ష్య వైఖరి సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశ అధ్యక్ష వహించిన డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థుల జీవితాలతోటి చెలగాటమాడుతున్న కళాశాల యాజమాన్యం గత వారం రోజుల నుంచి విద్యార్థులు కళాశాలకు వస్తున్న సరే కళాశాల గేటు మూసి వేస్తూ వచ్చిన విద్యార్థులు వెనుకకు మళ్ళీ వెళ్ళిపోతున్నారు ఎందుకు అని అడిగిన ఏఐఎస్ఎఫ్ వాళ్లు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం నాడు కళాశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కళాశాలలో స్కాలర్షిప్స్ రాలేదని విద్యార్థులను ఇబ్బంది పెడుతూ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు కళాశాల ఉపాధ్యాయులు, ఒకేషనల్ కళాశాలలో మూడు కోర్సులు ఉంటే 9 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన కళాశాలలో కేవలం ముగ్గురికి మాత్రమే పరిమితం చేస్తూ విద్యార్థులకు విద్యని బోధించకుండా తన ఇష్టానుసారంగా నడుచుకుంటున్న ఉ పాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ నెలకు ఒకసారి లేదా రెండుసార్లు కళాశాలకు వచ్చి విద్యార్థులకు పాఠాలు బోధించకుండా వెళ్ళిపోతుండు, విద్యార్థులు అడుగుతే వాళ్లని తిట్టడం ఇలాంటి కొన్ని కార్యక్రమాలు విద్యార్థులు భయపడే విధంగా ప్రవర్తిస్తున్న తీరు, అదేవిధంగా ఈ ఒక కళాశాలలో నీటి సౌకర్యం లేకుండా, టాయిలెట్ సమస్య విపరీతంగా పెరిగిపోవడం జరుగుతుంది, ఈ యొక్క కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి నెల నెల జీతాలు వేయకుండా ఒకరు ఒకరికి లక్ష నుంచి లక్షన్నర వరకు అఖిలు పెడుతూ ఉన్న వర్కర్స్ ని కూడా ఇబ్బంది పెట్టడం జరుగుతుంది, కళాశాల బిల్డింగ్ రెంటు ఇవ్వకుండా తప్పించుకుంట తిరుగుతున్న ప్రిన్సిపాల్, ఈ విధంగా కళాశాల కొనసాగితే విద్యార్థుల జీవితాలు అస్తవ్యస్తం అయ్యే విధముగా ఉంది కాబట్టి తక్షణమే ఉన్నత విద్య అధికారులు, కలెక్టర్ గారు స్పందించి విద్యార్థుల జీవితాలు క్రమ పద్ధతిలో పెట్టే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది, లేని క్రమంలో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదు అని తేల్చి చెప్పడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కళాశాల విద్యార్థులు, కళ్యాణ్, పవన్ రాజు సాయి శిల్పా శిరీష శివాని తదితరులు పాల్గొన్నారు

# వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

**- యం పి డి వో లావణ్య**



హుజూర్ నగర్ ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ వర్ష కాలం సీజన్ లొ గ్రామాలలో ఈగలు దోమల తో రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉన్నదని యం పి డి వో లావణ్య అన్నారు సోమవారం మండల కేంద్రం లొ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన లొ టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు మండలం లోని ప్రతి గ్రామం లొ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని కోరారు గ్రామాలలో వీధుల వెంట చెత్త చెదారం లేకుండా మురుగు నీరు నిల్వ లేకుండా ఎప్పటికి కప్పుడు శుభ్రపర్చుకోవాలని కోరారు ఈ సీజన్ లొ డెంగ్యూ మలేరియా టైఫడ్ చికెన్ గుణ్య వంటి జబ్బుల బరినుంచి కాపాడుకోవాలని అందుకు ముందు గా జాగ్రత్తలు తీసుకోవడమే మార్గమని సూచించారు ఈ కార్యక్రమం లొ తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ కళకారులు పాలకుర్తి శ్రీకాంత్ పల్లెల రాము గంట బిక్ష పతి గడ్డం ఉదయ్ మాగి శంకర్ పాక ఉపేందర్ కుందమల్ల నాగలక్ష్మి గజ్జి మంజుల రాధా మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# మట్టి విగ్రహాలు వాడుదాం -పర్యావరణాన్ని కాపాడుదాం

**- డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి గుడ్డేటి సూర్జిత్**





చౌటుప్పల్,ఆగస్టు25(నిజం చెపుతాం): పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి గుడ్డేటి సుజిత్ విజ్ఞప్తి చేశారు.ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి)విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు,వాగులు,నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయి.ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనం అవుతుంది.భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాలు ఉపయోగం తప్పనిసరి అని అన్నారు.గ్రహాల ర వ క ల్ప న లో న , వా టి వినియోగంలోనూ స్థానిక కూలీలు,శిల్పిలు,మట్టి కార్మికులు ఆధారపడతారని,మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని,ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని గుడ్డేటి సుజిత్ పిలుపునిచ్చారు.

# ప్రజా పాలన ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వేలు

హుజూర్ నగర్ ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్ గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఇంటింటి సర్వే గ్రామాల్లో అధ్యయనం సర్వే చేసి ప్రజా సమస్యలను వెలికి తీసి సమస్యల సాధన కోసం ఆందోళన పోరాటాలు చేపడుతున్నట్లు ఆ పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సేన్ పిలుపునిచ్చారు సోమవారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశం ఆవుల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక ప్రజా పరిపాలన స్తంభించి సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో అంతర్గత రోడ్లు మంచినీళ్లు విద్యుత్ తోపాటు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు ఇన్చార్జి పాలనలో అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు ఇటీవల కురుస్తున్న భారీ తుఫానుల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు ప్రభుత్వం వెంటనే తుఫాను బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు రైతులకు సకాలంలో యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు సమస్యల సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికి పర్యటించి సర్వే చేసి సర్వేలో వచ్చిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ యొక్క సమావేశంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల. వెంకటచంద్ర పిన్నపురెడ్డి. వెంకటరెడ్డి సిద్దిల వెంకటయ్య మాదూరి నరసింహ చారి నెట్టే. వెంకటేశ్వర్లు వెల్లం శెట్టి. వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్సై బండి మోహన్ బాబు ని సన్మానించినబిజెపి నాయకులు

హుజూర్ నగర్ ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ కు నూతనంగా విచ్చేసినటువంటి ఎస్సై బండి మోహన్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ వారితో పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యల గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలో సరైనటువంటి సిసి కెమెరాలు లేకపోయేసరికి బైక్ లు మరియు ఇండ్లలో చోరీలు బాగా జరుగుతున్నాయని అదేవిధంగా యువత మద్యానికి మరియు గంజాయికి బానిసలుగా మారి పెడదారి పడుతున్నారని వీటన్నిటిపై దృష్టి పెట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా




గోపి, పట్టణ నాయకులు బలవంత్ సింగ్, రంగనాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ

సోమాజిగూడ, ఆగస్టు 25(నిజం చెప్తాం): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గణేష్ మట్టి విగ్రహాలను పూజించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం నాడు హెచ్ఎండిఏ సహకారంతో గణేష్ మట్టి విగ్రహాల ను ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఏ. రాజేష్ పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా హెచ్ఎండిఏ అందించే గణేష్ మట్టి విగ్రహాలను ఈసారి కూడా ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్ జంట నగరాల్లో హెచ్ఎండిఏ మొత్తం లక్ష వరకు గణేష్ మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తుంది.ఇందులో భాగంగా జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ లో రెండు వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని జాయింట్ సెక్రటరీ చిలుకూరి హరిప్రసాద్ కోశాధికారి రాజేష్ అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు




పక్కనపెట్టి మట్టితో చేసిన గణేష్ ప్రతిమలను పూజించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి ఈ విద్యాసాగర్, హెచ్ఎండిఏఈ అశుతోష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల విడుదల కొరకు ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేత

నాగారం ఆగస్టు25. నిజం చెపుతాం ప్రభుత్వం నుండి రేషన్ డీలర్లకు రావాల్సిన 5 నెలల కమిషన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు వారు ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ లో వున్నా 5 నెలల కమిషన్ విడుదల కొరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు నాగారం మండల తహసీల్దార్ కి వినతి పత్రం సోమవారం అందజేయడం జరిగింది.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పని చేస్తూ ఉన్నటువంటి రేషన్ డీలర్లకు ఐదు నెలల పెండింగ్ బకాయిలు విడుదల కాక హమానీల దిగుమతి చార్జీలు,రూమ్ రెంట్లు కూడా కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నామని వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నెబోయిన లింగయ్య, ఉపాధ్యక్షురాలు పుష్పాంజలి, కోశాధికారి



వినీత, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి,ఉప్పలయ్య, సూర్యయ్య తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ

అంబర్పేట్: జూలై25( నిజం చెపుతాం ఈ సందర్భంగా ఎమ్మెల్యే లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ లి బాగ్ అంబర్ పెట్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి ,నల్లకుంట కార్పొరేటర్ వై అమృత ,ఎమ్మార్వో అన్వర్ హుస్సేన్ తో కలిసి అలికేప్ చౌరస్తాలో గల ఎస్ ఆర్ జి ఫంక్షన్ హాల్ లో 99 మందికి 1,00116/- చొప్పున దాదాపు 1 కోటి రూపాయల (కళ్యాణ లక్ష్మి 29 మందికి,షాదీ ముబారక్ 70 మందికి) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు గారు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడబిడ్డకి కళ్యాణ కానుకగా 1,0116 రూపాయలు అందే విధంగా పథకాన్ని అమలు చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బిక్షపతి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,అంబర్ పేట్ డివిజన్



బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్,లింగారావు,అఫ్రోజ్ భాయ్, బుచ్చిరెడ్డి,అజార్,నవీన్ యాదవ్,రుద్ర,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ఉప్పల్ పలు కాలనీల యువకులు నాయకులు





**- ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణింద్ర ఆధ్వర్యంలో**

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 25 ( నిజం చెపుతాం )ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ భద్రత, అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమని ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణిందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ న్యూశాంతి నగర్ , సత్యనగర్ గాంధీనగర్ కు చెందిన పలువురు నాయకులకు, యువకులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మొగిలిపాక అరుణ్ ,అనబోయిన రాజేందర్ సేనిగారం అభిరాం పుట్టల రవితేజ అనబోయిన సాయి వారి అనుచరులు 54 మందియువకులను బిజెపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి సీనియర్ నాయకులు ధర్మ రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , ఉపాధ్యాక్షులు భవిష్ ప్రసాద్, సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా, డివిజన్ కోశాధికారి దువ్వల రమేశ్ , అంజి రెడ్డి ఆడెపు రమేష్ వెంకట్ నవీన్ జైరాం నిశాంత్ ఉదయ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి

**- ఉప్పల్ బగాయత్ లో మహిళలకు మట్టి వినాయకుల పంపిణీ**

**- ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 25 (నిజం చెపుతాం) ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఅవుట్ భాగయత్ లో స్వయంభుగా వెలసిన గొప్పల చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మహిళలకు మట్టి వినాయకుని విగ్రహలను ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం ప్రతి



సంవత్సరం చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు

శేరిలింగంపల్లి, ఆగస్టు 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల శివాజీ నగర్ లో శ్రీ సిద్ధి వినాయక యూత్ మరియు షెడ్ దాత హరి కుమార్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులచే పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా వినాయక మండపాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రతి కాలనీని అభివృద్ధి పరచడంతో పాటు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహనకు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం స్థానికవాసులకు ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా సామాజిక కార్యక్రమాల నిర్వాహనకు కూడా అనువైన స్థలంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హరి కుమార్, హుస్సేన్ యాదవ్, ప్రదీప్ యాదవ్, రాములు, శ్రీను



ముదిరాజ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, దేవులపల్లి శ్రీకాంత్, సుభాష్ రాథోడ్, కృష్ణ రెడ్డి, రమేష్, రాజు ముదిరాజ్, రంగస్వామి యాదవ్, రాము, నవీన్ యాదవ్, నరసింహా, అలీ, చందు, వేణు రెడ్డి, మహేష్, వినయ్, శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్ల చెరువు కొలనును వెంటనే వినాయక నిమర్జనం కు అందుబాటులోకి తేవాలి





**- అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 25 (నిజం చెపుతాం) ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనును వెంటనే అదుబాటులోకి తేవాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కొలనును శుభ్రం చేయడంతో పాటు కొత్త నీటితో నింపాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా సౌకర్యాలను కల్పించాలన్నార సోమవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన పనులను గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల్లా గౌడ్ ఏఈ రాజ్ కుమార్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ట్రాఫిక్ సి ఐ నాగరాజు శానిటేషన్ డి ఈ చందన ఈగ ఆంజనేయులు ముదిరాజ్,తెల్కల మెహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ సల్లా ప్రభాకర్ రెడ్డి తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,జనగాం రామకృష్ణ,బుసం రఘునాథ్ రెడ్డి,గౌరిగే మహేష్, మంద మురళీకృష్ణ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్,వర్కల మధన్ గౌడ్,తోకట రాజు, బకారం అరుణ్,కాటేపల్లి విజయ్ గుప్తా, సతీష్ గౌడ్, నాగూర్ బాషా,చింతకింది శ్రీనివాస్,మల్లికార్జున,ప్రశాంత్ రెడ్డి,బట్కర్ కుమార్, రంగుల శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

కేశంపేట ఆగస్టు 25 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో మట్టి వినాయకుల పంపిణీ, రసాయనాలు వాడని సహజ మట్టితో గణపతి విగ్రహాలను పూజించాలని బిజేవైఎం జిల్లా ఆధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ పిలుపునిచ్చారు, వినాయక చవితి పండుగ సందర్భంగా గత 5 సంవత్సరాలుగా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కేశంపేట మండల కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి, ప్రకృతిని కాపాడలంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం తగ్గి, పర్యావరణానికి హాని జరగదు.కాబట్టిసంప్రదాయానికి అనుగుణంగా, పర్యావరణ హితంగా వినాయక చవితిని జరుపుకోవడానికి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శివాజీ అన్నారు. అలాగే మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం ద్వారా, ప్రకృతిలో భాగమైన రీసైక్లింగ్ పద్ధతులను పాటించినట్లు అవుతుందన్నరభవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి, ఇలాంటి పర్యావరణ హిత పద్ధతులను ప్రోత్సహించడం అవసరమని వినాయక చవితి పండుగను మట్టితో



చేసిన, పర్యావరణానికి హాని చేయని గణపతి విగ్రహాలతో జరుపుకోవాలన్నరు ఈ కార్యక్రమంలోబ్రహ్మచారిగణేష్.నక్క గోపాల్.ప్రవీణ్ రెడ్డి.దసరి యాదయ్య.మహేష్.శ్రీకాంత్ రెడ్డి.రోయ్యల ఆంజనేయులు .జులపల్లి ఆనసుయ్యమ్మ.తదితరులు పాల్గొన్నారు

# లైంగిక ఆరోపణల దుమారం.. సొంత ఎమ్మెల్యేపై కాంగ్రెస్ సస్పెన్షన్ వేటు

తీవ్రమైన లైంగిక ఆరోపణల వివాదంలో చిక్కుకున్న కేరళ యువ ఎమ్మెల్యే రాహుల్ మమ్కూటథిల్‌పై కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలు తీసుకుంది. ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఆయన పార్టీ కార్యక్రమాలకు, శాసనసభా పక్ష సమావేశాలకు దూరంగా ఉండాల్సి వస్తుంది.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**- ప్రజావాణి ఫిర్యాదులు :48**
**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల, ఆగస్టు 25 (నిజం చెపుతాం )ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం...

**- సింగరేణి భవన్ లో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ...**



గండిపేట్, ఆగస్టు 25 (నిజం చెపుతాం): వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ శ్రీ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- రామంతపూర్ ఘటనలో గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**
**- కోటి రూపాయల నగదు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 25 (నిజం చెపుతా%శీ%)రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ కోరడం జరిగింది. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో 5 గురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే అన్నారు. మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ లకు సహాయం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడం జరిగిందిఅలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జెల్లా వెంకటేశం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**



చౌటుప్పల్,ఆగస్టు25 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం కోయిలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,సంత్ కబీర్ జాతి అవార్డు గ్రహీత,చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు స్వర్గీయ జెల్లా వెంకటేశం మరణం చాలా బాధాకరమని,గ్రామ అభివృద్ధి కోసం,కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆయన సోమవారం కొయ్యలగూడెం లోని రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ లో జరిగిన "దశదిన" కార్యక్రమంలో పాల్గొని,జెల్లావెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు.వారి సతీమణి మాజీ ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ,కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపి, వెంకటేశం చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎల్లం బావి మాజీ సర్పంచ్ గుర్రం కొండల్,మాజీ ఎంపిటిసి కంది భూపాల్ రెడ్డి,మండల నాయకులు మాచర్ల సంతోష్ కుమార్, నాయకులు గడ్డం జయశంకర్, గుర్రం రాఘవేందర్,తోర్పునూరి లింగ స్వామి,పొట్టబతిని పురుషోత్తం,గంజి కృష్ణ,ఎర్రగుంట నరసింహ,గుర్రం సత్తిరెడ్డి,మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినోత్సవంగా పాటించాలి

**- టి.టి.సి. ఈఎ. రాష్ట్ర అధ్యక్షుడు మంకెన కరుణాకర్ రెడ్డి.**



నేరేడుచర్ల, ఆగష్టు 25(నిజం చెపుతాం న్యూస్):సెప్టెంబర్ 1, 2004 నుండి వచ్చిన కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్నిహూరద్దు చేయాలని టీటీసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు మంకెన కరుకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పెన్షన్ ఉద్యోగి హక్కు అని భిక్ష కాదని పేర్కొన్నారు. సి.పి. ఎస్.ఏర్పాటు ద్వారా ఉద్యోగులకు సామాజిక భద్రత లోపింబందన్నారు. ఉద్యోగులకు ఆననిపాతంగా మాన గత ప్రభుత్వం జారీ చేసిన జీవోనెం. 28 ను రద్దు చేయాలన్నారు. మార్చిలోకేంద్ర ప్రభుత్వం సి.పి.ఎస్. లో మార్పులు సూచించడాని మార్చి 2023లోహూహూఆర్థిక కార్యదర్శి టి. వి. సోమనాథన్ కమిటీనినియమించిందన్నారు దీని సిఫారసుల మేరకు యునైటెడ్ పెన్షన్ స్కీం (యు. పి.ఎస్) ను 2024 ఆగష్టు 24న కేంద్ర కేబినేట్ ఆమోదించిందన్నారు, కార్పోరేట్ కుట్రదాగి ఉన్న యు.పి.ఎస్ విధానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల ఆర్థిక భద్రతకు గొడ్డలి పెట్టు లాంటిది అన్నారు, ప్రతినెలహూహూరాష్ట్రం నుండి సిపిఎస్హూకాంట్రిబ్యూషన్ రూ.600 కోట్లు షేర్ మార్కెట్ కు (ఎన్ పి ఎస్) ట్రస్ట్.ద్వారాతరలిపోతున్నాయన్నారు. రాష్ట్రం నుండి వసూలు చసిన రూ. 10.5 లక్షల కోట్లు కార్పొరేట్హూహూచేతుల్లోకి మారుతున్నాయన్నారు .దేశంలో పశ్చిమబెంగాల్, త్రిపురలలో సి. పి. ఎస్.విధానం లేదని, గతంలో కాంగ్రెస్ పాలనలో ఉన్న రాజస్థాన్, చత్తీస్ గడ్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోని జార ండ్, హిమాచల్ ప్రదేశ్ లలో సి.పి. ఎస్.ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలుచేస్తున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మేన పోస్టహూతో హామీ ఇచ్చినందున తెలంగాణ రాష్ట్రంలో కూడా పాత ఇన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సెప్టెంబర్ 1,న దశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎక్కడిక్కడ నిరసన వ్యక్తం చేసి పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలన్నారు.

# దూరవిద్య ఉజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు

**- డిప్యూటీ డైరెక్టర్ ధర్మనాయక్**



ఆలేరు ఆగష్టు 25 (నిజం చెపుతాం)దూరవిద్య ద్వారా ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు సాధ్యం అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ధర్మనాయక్ అన్నారు.కోయ,ఆదివాసులకి మరియు ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు స్టడీ సెంటర్ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడిన అవసరమైన సౌకర్యాలపై వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు.అలాగే ప్రతి కౌన్సిలర్ కనీసం 50 అడ్మిషన్లు తీసుకురావాలని సూచించారు.కౌన్సిలర్స్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి మూలస్తంభాలని పేర్కొంటూ,యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.స్టడీ సెంటర్%-%058లోని ఆలేరు కళాశాల ప్రిన్సిపాల్ జె.రాజారామ్,కోఆర్డినేటర్ ఎస్.జ్యోతి మాట్లాడుతూ ఆగష్టు 30వ తేదీ వరకు డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతాయని తెలిపారు.తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించే ఈ ఓపెన్ యూనివర్సిటీ ఉద్యోగులు,గృహిణులు,ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వారికి చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరమని వివరించారు.అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఈ యూనివర్సిటీ డిగ్రీ ఇతర విశ్వవిద్యాలయాల డిగ్రీలతో సమానమని స్పష్టం చేశారు.అదేవిధంగా సెకండ్ ఇయర్,థర్డ్ ఇయర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజులు చెల్లించడానికి కూడా ఈ నెల 30 వరకు చివరి అవకాశం ఉందని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ జాక్ట్ కె.ఉపేంద్ర ఫోన్: 9550633401 ను సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్ బొల్లంవెంకటేశ్వర్లు క్రీడా దుస్తులు పంపిణీ




హుజూర్నగర్ మండలం ఆగస్టు 25 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)

హుజూర్నగర్ మండలం కరక్కల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ గా హిందీ టీచర్ బొల్లం వెంకటేశ్వర్లు తను పనిచేస్తున్న పాఠశాల యందు మమకారంతో క్రీడాకారులకు క్రీడ దుస్తులు సుమారు 6000 తోటి క్రీడ దుస్తులు అంద చేయడం జరిగినది వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం ఆరోగ్యం బాడి ఎంతో ఉత్సాహంగా ఉంటుంది విద్యార్థులు క్రీడలతోపాటు చదువులు కూడా బాధ్యతగా స్వీకరించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి వి మైసయ్య నాగమోహనరావు ఆర్ శ్రీనివాస్ రామకృష్ణ నరేష్ జయరాం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 25(నిజం న్యూస్) విశ్వబంధుత్వ మరియు రాజయోగిని ప్రకాశమణి దాది గారి 18వ పుణ్యస్మృతి దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి వరంగల్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు, ఎస్ ఆర్ విశ్వవిద్యాలయం శారీరక విద్యా ప్రొఫెసర్, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ 303 ఎన్నికైన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%"మనిషి మరొకరికి ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి రక్తం. రక్తదానం చేయడం వల్ల ఇతరులకు కొత్త జీవితాన్ని ఇవ్వగలం, ఒక నిండు జీవితాన్ని రక్షించగలం. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ నర్సంపేట నిర్వాహకులు శివజ్యోతి, డాక్టర్ ప్రభాకర్, దూల రవీందర్, వాకర్స్ గాటిక రవీందర్ రాంబాబు, వరంగల్ జిల్లా ప్రైవేట్ శారీరక విద్యా ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రైవేట్ శారీరక విద్యా ఉపాధ్యాయుల సంఘం సహాయ కార్యదర్శి కుంట విజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పిల్లలలో శారీరక, మానసిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్.**



మహబూబాబాద్, ఆగస్ట్.25 టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్)సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ (డైక్) సెంటర్ ను, అస%శీ%క్రమణ వ్యాధుల చికిత్స కేంద్రం లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది భారతదేశంలోని "రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమ్" ( ఆర్ బి ఎస్ కె ) కింద 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి, చికిత్స చేయడానికి ఏర్పాటు చేయబడిన కేంద్రం అని, ఈ కేంద్రం లో పిల్లలలో శారీరక, మానసిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, వాటికి తగిన చికిత్స అందించే లక్ష్యంతో పనిచేస్తాయని తెలిపారు. రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమము క్రింద క్షేత్ర స్థాయి లో పని చేసే సిబ్బంది వారు గుర్తించిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను జిల్లా డైక్ సెంటర్ కు రెఫర్ చేయాలని అన్నారు అస%శీ%క్రమణ వ్యాధుల చికిత్స క్లినిక్‌లో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి అసక్రమణ వ్యాధులను త్వరితగతిన గుర్తించి సమగ్ర వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది ప్రతి రోగి పట్ల శ్రద్ధ చూపుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడం, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను తగ్గించవచ్చని చెప్పారు. అనంతరం, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, అసక్రమణ వ్యాధుల చికిత్స కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్, డైక్ మేనేజర్ విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి






రామగుండం ఆగస్టు 25, (నిజం న్యూస్) గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్,గోదావరిఖని టూ టౌన్,రామగుండం సర్కిల్ పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు.మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు.విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి, నిపుణులతో పనులు చేయించండి.మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు, ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దుడిజేలకు అస్సలు అనుమతి లేదు.రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు.మైకులు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉంచాలి మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలివర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి.భక్తుల తాకిడికి తగినట్లు మండపాల దగ్గర ఏర్పాట్లు తప్పనిసరి.గణేష్ మండపాల వద్ద ఇతర మతాలను, వ్యక్తులను కించపరిచే విధంగా,రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడడం,పాటలు ప్లే చేయడం చేయకూడదుగణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదు.గణపతి మండపాలు ఏర్పాటు చేసే దగ్గర కచ్చితంగా రెండు డ్రమ్ములలో వాదరు ఒక ఐదు బస్తాలలో ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఏర్పాటు చేయాలి అనుకోని అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగపడతాయి.రాత్రి పడుకునేటప్పుడు ఖచ్చితంగా మండపలను కర్టెన్స్ తో,కానీ ఏదైనా రేకులు,ఇతర వస్తువులు అడ్డుపెట్టాలి.లోపలికి జంతువులు గాని లేదా ఇతర వ్యక్తులు లోపలికి రాకుండా, దేవుని వద్ద దీపాలు ఉంటాయి కనుక గాలి కి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కనుక భద్రత దృష్ట్యా క్లోజ్ చేసుకోవాలి. వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి,ట్రాఫిక్కు ఆటంకం కలిగించరాదు.మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలిపాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు,తండ్రి పేరు,ఫోన్ నెంబర్, చిరునామా).మరియు కమిటీ ప్రెసిడెంట్/కన్వీనర్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి.రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని తెలిపారు. డీజే లు నిషిద్ధమని పేర్కొన్నారు. మండపాల వద్ద పర్యవేక్షణ కోసం కమిటీ సభ్యులు ఇద్దరు ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద భక్తి భావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ గారు హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని పోలీసు వారికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరి ఇన్స్పెక్టర్ ప్రసాదరావు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్,రామగుండ%శీ% ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో గోసపడుతున్న రైతులు

**- రైతులందరికీ సరిపడా యూరియాను తక్షణమే సరఫరా చేయాలి.**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు,25( నిజం న్యూస్)సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ,మరియ ు అఖిల భారత రైతు– కూలీసంఘం( ఏ ఏఐ కే ఎం ఎస్ )సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా అఖిల భారత రైతు–కూలీ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సనప పొమ్మన్న బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా మైదాన ప్రాంతంలో అరకొర వర్షాలతో రైతాంగం బోర్లు బావుల ద్వారా అష్ట కష్టాలు పడి సేద్యం చేసి నాట్లు వేసినారు చల్లుదామంటే యూరియా అందుబాటు లేక మహా ఇబ్బంది పడుతున్నారు పైరులు దెబ్బతింటున్నవి ప్రభుత్వపరంగా గాని బహిరంగ మార్కెట్లో కానీ యూరియా అరకొరగా దొరుకుతున్నా అధికారుల కనుసన్నలలో రాజకీయ నాయకుల చాటుమాటు సిఫారసులతో బహుకొద్దీ మందికి యూరియా లభిస్తున్నది దీనికి తోడు బ్లాక్ లో రైతుల అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉన్న కొద్దిపాటి యూరియాను అధిక ధరలకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు, ఇంకా కొంతమంది అక్రమ వ్యాపారులు గోడౌన్లలో, నిలువ కేంద్రాల్లో, అక్రమంగా యూరియాను దాచి రాత్రికి రాత్రి అమ్ము కుంటున్నారు ప్రభుత్వం అదిగో యూరియా తెప్పిస్తున్నాం, ఇదిగో రేపు వస్తుంది. అని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం ప్రభుత్వంఅలసత్వాన్ని ,మొద్దు నిద్రను వీడి తక్షణమే యూరియాను దిగుమతి చేసుకొని ఈ సీజన్కు సరిపడా రైతాంగానికితక్షణమే ఇవ్వాలన్నారు లేనట్లయితే మా సంఘం తరఫున రైతులతో ఆందోళన పోరాటఉ ద్యమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. "అదునా పదదునా" అన్నట్లుగా ఇంకా ఆలస్యం జరిగితే వరి పంట తీవ్రంగా దెబ్బతింటుంది ప్రభుత్వం చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వంవ్యవహరించకూడదని అన్నారు తక్షణమే అక్రమంగా నిలువ చేసిన గోడౌన్ల పై అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలి అలాగేసన్న,చిన్నకారు, పేద రైతాంగానికి సబ్సిడీపై సరిపడినంత యూరియాను తక్షణమే సరఫరా చేయాలి. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు– కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కె మదర్, ఆరం కోటక్క, జవ్వాజి బాలయ్య, జాటోత్ బిక్షపతి , హెచ్చు యాకన్న, జిన్నా కవిత, లింగా చారి, కృష్ణ, సరిత, కాటమరాజు, ఎర్రయ్య, ధారావత్సుమన్,గణేష్,భానోత్వీరన్న,తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలపై బిజెపి నిరసన






జడ్చర్ల ఆగస్టు 25 (నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ జడ్చర్ల మండలం అధ్యక్షులు యట రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి రెండు సంవత్సరములు కావస్తున్న హామీలను మరిచి కల్లబొల్లి మాటలతో గారడి చేస్తూ కాలయాపన చేస్తున్న సందర్భంగా ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు పరచాలని జడ్చర్ల మండల శాఖ నిరసన తెలియజేస్తున్నది ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ఆరు గ్యారంటీలు ఇచ్చి ఇప్పటివరకు ఆరు గ్యారెంటీలను సమకూర్చలేని స్థితిలో కాంగ్రెస్ ఉన్నట్లు మండల అధ్యక్షుడు రామకృష్ణ హెచ్చరించారు వెంటనే ఆరు గ్యారెంటీలు పింఛన్లు అమలు చేయకపోతే భారీ ఎత్తులో బిజెపి నిరసనలు ధర్నాలు చేపడతామని మండల అధ్యక్షుడు రామకృష్ణ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ ఎడ్ల బలవర్ధన్ గౌడ్ మండల ఇన్చార్జ్ సామల నర్సింలు మండల మాజీ అధ్యక్షులు రమేష్ జి మండల ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి చర్లపల్లి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నరేష్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు కాశన్న రమేష్ తిరుపతి మోహన్ నాయక్ శివ ముదిరాజ్ లింగం బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పింఛన్ రాని మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా..

**-రైతులందరికి యూరియా అందించాలి.**
**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్.**




బయ్యారం:ఆగస్టు.25.(నిజం చెపుతాం)తెలంగాణ వ్యాప్తంగా రైతులు యూరియా దొరకక రోజుల తరబడి క్యూ లైన్లలో పగలు రాత్రులుతేడా లేకుండా ఎండలో,వానలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు.సోమవారం మండలంలోని రైతులందరికి యూరియా అందే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకివాలని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం వ్యవసాయ శాఖ ఏఈఓ నాగరాజుకు పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోతు లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను,వాంకుడు జగన్, కొండల్ నాయక్,ఇరుప రాజేష్ గుగులోత్ రామకోటి,పార్టీ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మహిళ వాలీబాల్ టోర్నమెంట్ పాంప్లెంట్ నీ ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు





జడ్చర్ల ఆగస్టు 25, (నిజం చెపుతాం) జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ శ్వేత రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా శ్వేతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్చర్ల బిఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో రాష్ట్రస్థాయి మహిళ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా సోమవారం వాలీబాల్ క్రీడకు సంబంధించి పాంప్లెట్ నీ బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రనిల్ చందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య బిఆర్ఎస్ నాయకులు పాలాది రామ్మోహన్ సింగల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి కౌన్సిలర్లు దేవా సతీష్ ఉమా శంకర్ గౌడ్ కోట్ల ప్రశాంత్ రెడ్డి లక్ష్మీ శంకర్ నాయక్ ఇమ్ము హఫీజ్ ఉర్ రెహమాన్ సుప్ప ప్రకాష్ శ్రీశైలం యాదవ్ మహమ్మద్ డానిష్ కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బీపీ మండల్ 107వ జయంతి...

జడ్చర్ల ఆగస్టు 25 (నిజం చెపుతాం) బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 107వ జయంతి సందర్భంగా విభిన్న పార్టీలు,ప్రజా సంఘాల సారధ్యంలో జడ్చర్లలో ఎమ్మార్వో ఆఫీస్ పక్కన బీపీ మండల్ 107వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పక్కీర్ జహంగీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత తో అధికారికంగా జయంతి వేడుకలు దేశ వ్యాప్తంగా నిర్వహించాలి అప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో బీపీ మండల్ ఎవరు మన జాతికి చేసిన సేవలు, పనులు తెలుస్తాయి మండల కమిషన్ ఏర్పాటు చేసిన మహనీయుడు బీపీ మండల్ అని కొనియాడారు.బీపీ మండల్ నాయకత్వంలో ఓబీసీ గా ఏర్పడింది దేశ వ్యాప్తంగా బీసీ సంఘాల కు ,బీసీ కులాల కు ఐక్యత ఏర్పడ్డది .ఒక బీసీ ప్రధానమంత్రి గా నరేంద్ర మోదీ 42శాతం రిజర్వేషన్లు పార్లమెంటులో అమలు చేయాలని కోరారు వచ్చే జయంతి నాటికి రిజర్వేషన్లు అమలు చేస్తూ అధికారికంగా బీపీ మండల్ జయంతి నీ నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నడిమింటి శ్రీనివాస్,బీజేపీ నేత బాలవర్ధన్ గౌడ్,మాజీ ఎంపీపీరాములు,బూరుగుపల్లి కృష్ణ యాదవ్ , జంగయ్య మాదిగ,రాఘవేందర్ ,ఇంతియాజ్ ఇమ్ము ,ఆలూరు నర్సింలు,చౌదరి , బి సీ రాష్ట్ర నాయకులు జక్కా చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు




# పీస్ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్పి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 25 నిజం న్యూస్ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు శాంతిగవంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జరుపుకోవాలని ప్రతి ఒక్క గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని వినాయక మండపం దగ్గర తగు జాగ్రత్తలు వహించాలని అలాగే ఆన్లైన్లో వినాయక మండపాల గురించి నమోదు చేసుకొని అనుమతులు తీసుకొని వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అనుమతులు తీసుకొని నిపుణులతో విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది అలాగే పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది కాబట్టి ప్లాస్టిక్ వస్తువులను వాడడం తగ్గించాలని రాత్రి 10 దాటిన తర్వాత సౌండ్ సిస్టం బంద్ చేయాలని నిమర్జనాలలో డీజే ని ఉపయోగించరాదని ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని గణేష్ మండపాల దగ్గర డ్రమ్ములలో నీరు నిలువ ఉంచుకోవాలని ఐదు బస్తాలలో ఇసుకను కూడా నిలువ చేసుకోవాలని అనుకోకుండా జరిగే అగ్నిప్రమాదాలకు ఉపయోగపడతాయని. పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ ఏర్పడే విధంగా చేయకూడదని కమిటీ సభ్యులను డిఎస్పి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ గౌడ్ ,కోటేశ్వరరావు, మరిపెడ తాసిల్దార్ కృష్ణవేణి, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ నంద్ , మరియు మరిపెడ మైనార్టీ సభ్యులు పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బీడి కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలపై అవగాహన సదస్సు



ఆలేరు ఆగస్టు 25 (నిజం చెపుతాం) బీడి కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాల దరఖాస్తులపై అవగాహన సదస్సు నేడు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆలేరు లో జరుగుతుంది.ఈ సదస్సు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ వెల్ఫేర్ కమిషనర్ డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల తెలిపారు.బీడి కార్మికుల పిల్లలు 2025%-%26 విద్యాసంవత్సరానికి గాను ప్రోత్సాహక ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునే విధానం పై అవగాహన కల్పించడానికి ఈ సదస్సు ఏర్పాటు చేయబడింది.ఆలేరు బీడీ కార్మిక దవాఖాన ఆధ్వర్యంలో ఆన్లైన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయబడింది.కేవలం రూ.30 తో పిల్లలకు రిజిస్ట్రేషన్ **చేసే సౌకర్యం కల్పించనున్నారు.విద్యార్థులు తీసుకురావాల్సిన పత్రాలు...**

**స్టడీ సర్టిఫికేట్**
**విద్యార్థి బ్యాంక్ పాస్‌బుక్**
**విద్యార్థి ఆధార్ కార్డు**
**మొబైల్ నంబర్**
**బీడీ కంపెనీ / %ఖాకీ% గుర్తింపు కార్డు**
**ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా హాస్పిటల్ గుర్తింపు కార్డు**

**ఉపకార వేతనాలు:**
**1%-%4 తరగతులు: □1000**
**5%-%8 తరగతులు: □1500**
**9%-%10 తరగతులు: □2000**
**11%-%12 తరగతులు: □3000**
**నాన్ ప్రొఫెషనల్ డిగ్రీ / పీజీ / డిప్లమా: □6000**
**ఐటీఐ / పాలిటెక్నిక్: □8000**
**ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు: □25,000**

ఈ కార్యక్రమంలో కార్మిక కమిషనర్, జిల్లా విద్యార్థులు, బీడీ కంపెనీ యాజమాన్యాలు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, బీడీ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు.సదస్సులో డాక్టర్ నిఖిల (సీనియర్ మెడికల్ ఆఫీసర్, బి డబ్ల్యు డబ్ల్యు డబల్యూ ఎఫ్ డిస్పెన్సరీ,ఆలేరు),రాజేష్ (ఫార్మసిస్టు),డి.మొగిలి మరియు కార్మిక కమిషనర్ కార్యాలయం తరపున భూరో పాల్గొననున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ ఆగస్టు 25 (నిజం చెపుతాం) మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన ఉండారి రామకృష్ణ భార్య ప్రీతి స్థానిక ఏరియా హాస్పిటల్ లో నాలుగు రోజుల క్రితం డెలివరీ అయ్యింది. డెలివరీ అయినప్పటినుండి శ్వాస ఆడక ఇబ్బంది పడుతుండడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, గ్రామ యువత, ఏజేఆర్ టీం తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక కారణాలతో ఇల్లు కూల్చి పందిరి వేసిన చందంగా ఇందిరమ్మ ఇండ్ల పరిస్థితి

**- సిపిఐ ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి హౌసింగ్ పీడీ కార్యాలయంలో బైఠాయించి ఆందోళన**
**- మహబూబాబాద్ టౌన్ కోయగూడెం పెనుగొండ బయ్యారం బాధితులతో కలిసి నిరసన**
**- సాంకేతిక కారణాల సమస్య ఒకవైపు ఇంకా ఇల్లు కట్టనందున రద్దు చేస్తున్నట్లు గ్రామపంచాయతీ నోటీసులు మరోవైపు ఇదేం చోద్యం**
**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి సూటి ప్రశ్న**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు, 25 (నిజం న్యూస్ )సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి పీడీ కార్యాలయంలో బయటాయించి నిరసన ఆందోళన చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలో అనేకమంది ఇందిరమ్మ లబ్ధిదారులు సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడ్డ చిన్నంగా ఇందిరమ్మ ఇంట్లో సమస్య ఉ ఒదన్నారు మహబూబాబాద్ పట్టణంలోని 22వ వార్డు మరియు బయ్యారం మండలం కోయగూడెం పెనుగొండ వివిధ గ్రామాలలో సాంకేతిక కారణాలతో ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా లబ్ధిదారుల కష్టాలు అనేకం అన్నారు అధికారులు వారే ముగ్గు పోయమని వెంటనే నిర్మించాలని ఒకవైపు చెపుతూ మరోవైపు తమ పేర్లు తప్పు పడ్డాయని సాంకేతిక కారణాలతో వారికి నోటీసులు ఇస్తూ ఇబ్బందులు పెడుతూ గత మూడు నెలలుగా ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నారని పేర్కొన్నారు మహబూబాబాద్ పట్టణంలో అనేక సమస్యలతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని మరియు బయ్యారం మండలం కోయగూడెం గ్రామపంచాయతీలో 20 మంది లబ్ధిదారులకు వచ్చినా కూడా ఇంతవరకు ఒక్కరికి కూడా నిధులు మంజూరు కాలేదని వారికి సాంకేతిక సమస్య ఉన్నదని చెబుతూ వస్తున్నారన్నారు అధికారుల తీరుతో ఇండ్లు కూల్చి పునాదులుతవ్వి మెటీరియల్ తెప్పించి అనేక ఇబ్బందులతో ప్రజలు గ్రామపంచాయతీల చుట్టూ మున్సిపాలిటీ చుట్టూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఇప్పటికైనా వీరి సమస్యలు పరిష్కరించి వారికి ఇందిరమ్మ ఇల్లు సకాలంలో మంజూరి అయ్యే విధంగా చూడాలని లేకపోతే ఆందోళన నిర్వహిస్తామని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పిడి కార్యాలయంలో బైఠాయించి చుట్టుముట్టి నిరసన ఆందోళన చేశారుఈ నిరసన కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న బాధితులు చరణ్ వీరన్న శారద ఉమా యాస్మిన్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ జ్యోతి భాస్కర్ వెంకన్న వంగూరి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్పందించిన పీడీ వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు నేను యెడల ఆందోళన ఉదృతం చేస్తామని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 25 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ చేసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



తంగళ్లపల్లి, ఆగస్టు 25, (నిజం చెపుతాం) నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన కైరం కొండ బాలకృష్ణ గారి తండ్రి తేదీ 20 -8 -2025 రోజున స్వర్గస్తులైనారు కావున వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం 5లీటర్ల సన్ ఫ్లవర్ ఆయిల్, వంట సామాన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, హ్యూమన్ రైట్స్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సాహేద బేగం, వైస్ ప్రెసిడెంట్ భాగ్య, జాయింట్ సెక్రటరీ అన్వేష్ పాల్గొన్నారు. ఇట్టి సాహాయం చేసిన హ్యూమన్ రైట్స్ సభ్యులందరికీ కైరం కొండ బాలకృష్ణ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులు పరిష్కరించాలి

**- వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 25 (నిజం చెపుతాం)సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా నేడు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు గారికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు. 5,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు,భార్యభర్తల ఫిర్యాదులు, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# బాలికల వసతి గృహ నిర్మాణం త్వరగా పూర్తి చెయ్యాలి





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 25 (నిజం చెపుతాం)సోమవారం సాయంత్రం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ యం.పి లాడ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణం నవంబర్ చివరి వారం వరకు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిధులకు ఎలాంటి ఇబ్బందులు లేవని అందువల్ల త్వరగా పనులు పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు వరకు ప్రస్తుతం మంజూరు పొందిన ఈ వసతి గృహానికి భవిష్యత్తులో మరో అంతస్తు నిర్మించే విధంగా చూస్తామని తెలిపారు. మొత్తం 8 విశాలమైన గదులతో పాటు రెండు పక్కల మరుగుదొడ్లు నిర్మించనున్నారు.గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులో కలిపి 120 మంది విద్యార్థులు వసతి ఉండే విధంగా నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, పంచాయతీరాజ్ డి.ఈ శ్రీనివాసులు, ఆర్.ఐ. మధు, మహిళా వసతి గృహ ప్రిన్సిపాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్‌లి**




మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 25( నిజం న్యూస్) సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మట్టి గణపతి లను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, పోస్టర్ ఆవిష్కరించి, కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసంప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని, కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు,అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్డి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి, ఎస్ డబ్ల్యూ ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం ఆగస్టు 25, (నిజం న్యూస్ )అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారుముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గడ్డం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని,తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు





**-రైతులకు 24 గంటల కరెంట్ అందించాలి**
**-మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి**
**-స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందించాలి**
**-భీమలింగం హై లెవెల్ బ్రిడ్జి పనులను తక్షణమే ప్రారంభించాలి**
**-బిజెపి డిమాండ్**

వలిగొండ ఆగస్టు 25 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండలం కేంద్రంలో మండలంలోని స్థానిక సమస్యల పైన సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి హాజరయ్యారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అనేక సమస్యలు ప్రస్తావించారు. గ్రామాలలో డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఊరికి దగ్గరగా ఉన్న కాలువల వెంట కల్వర్టుల నిర్మాణం, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాల్లో, ఇతర గ్రామాలను కలుపుతూ ఉన్నటువంటి రోడ్లను మరమత్తులు చేపట్టి పునర్నిర్మించాలన్నారు. రైతులకు అందించే ఉచిత విద్యుత్తు ఈ మధ్యకాలంలో తక్కువ సమయం కుదించారని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నాణ్యమైన 24 గంటల వ్యవసాయ విద్యుత్తు అందించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు. భీమలింగం హై లెవెల్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించి ముఖ్యమంత్రి ఇచ్చిన మాట, స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తి చేసి నీటి విడుదల చేయాలి. మండల కేంద్రంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులు, గంజాయి మహమ్మారిని అరికట్టాలి. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు కల్పించాలి. అదేవిధంగా మండల కేంద్రంలో రెండో వార్డు, మూడో వార్డులో ప్రజలకు నీటి కొరతను తీర్చాలి ఇవే కాకుండా ఇంకా అనేక స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ తరపున డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకు మెమోరండం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బంధారపు లింగస్వామి, జిల్లా నాయకులు ఎలిమినేటి వెంకటేశం, కందుల తానీషా, రాచకొండ కృష్ణ, బందారపు రాములు, మందుల లక్ష్మి, మైసొల్ల రామనర్సు, బచ్చు శ్రీనివాస్, బొడిగె ఆనంద్, రావుల పద్మారెడ్డి, మండల నాయకులు గంగదారి దయాకర్, మందుల నాగరాజు, లోడే లింగస్వామి, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, దయ్యాల వెంకటేశం, ఆవుల శీను, రేగురి అమరేందర్, రేగు శ్రీధర్, బుంగమట్ల మహేష్, హరికృష్ణ, పబ్బు రమేష్, చెరుక దానయ్య, కట్ట దానయ్య, కీర్తి వెంకటేశం, ఏరువ కృష్ణ, గుర్రం కుమారస్వామి, మండలోజు రాజేశ్వర చారి, నాగెల్లి సందీప్, లాలయ్య, జంగయ్య, ఎర్రవోలు జంగయ్య, గట్టు రాజు, సైదులు రెడ్డి, సురేష్, కట్ట బిక్షం వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు మా గ్రామ ప్రజలను కాపాడండి

**- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వంగూరి సందీప్**



నాగారం ఆగస్టు 25. నిజం చెపుతాం... మండల పరిధిలోని ఈటూరు గ్రామ పంచాయితీలో గత కొంత కాలంగా కోతుల నుండి ప్రజల ప్రాణాలకే ముప్పు వచ్చిందని కోతుల భారీ నుండి ఈటూరు గ్రామ ప్రజలని కాపాడాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వంగూరి సందీప్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం నాడు గ్రీవెన్స్ డే సందర్భంగా నాగారం మండలం ఈటూరు గ్రామపంచాయతీ లోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వంగూరి సందీప్ మాట్లాడుతూ గత కొంతకాలంగా మా గ్రామంలోకి కోతులు వచ్చి ఈటూరు గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థుల పైన మరియు వృద్ధుల పైన కోతులు దాడులు చేస్తున్నాయని, ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వాహనదారుల పైన దాడి చేయడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై వారు సైతం ఉన్నారని కలెక్టర్ కు తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఇండ్లలోకి వచ్చి భరించలేని విధంగా కోతులు ఇబ్బంది పెడుతున్నాయని, అటవీశాఖ అధికారులు, మరియు ప్రభుత్వం వీలైనంత త్వరగా స్పందించి ఈటూరు గ్రామంలోని కోతులని బంధించి దట్టమైనటువంటి అటవీ ప్రాంతంలో వదిలి ఈటూరు గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈటూరు గ్రామ ప్రజలందరికీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు పోలేపాక అంజి పాల్గొన్నారు

# స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



గరిడేపల్లి ఆగస్టు 25 (నిజం చెపుతాం) సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి స్థానిక సమస్యలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని స్థానిక సమస్యలపై గరిడేపల్లి మండలంలో ఎమ్మార్వో కి వినతి పత్రాము గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడుపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండలంలోని ఇటీవల కాలంలో వచ్చిన వర్షాలకు కొట్టుకుపోయిన పంట పొలాలకు ఇసుక మేటలు వేసిన వాటికి నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామంలో అర్హులైన వారికి అందించాలని, భూ సమస్యలను భూభారతి ద్వారా పెండింగులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అధికారానికి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతామని ఇచ్చిన మాటని నిలబెట్టుకొని ఆసరా పింఛన్లను 4000, వికలాంగుల పెన్షన్ లు 6000 తక్షణమే అమలు చేయాలని, భూమిలేని రైతు కూలీలకు ఇస్తామన్న 12000 రూపాయలు అందించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పేద మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కారానికి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల నిర్వహణ చేయకపోవడం వల్ల స్థానికంగా ఉన్న ప్రతి గ్రామంలో పారిశుధ్యము, గ్రామ అభివృద్ధి ఆగిపోయినది. కావున తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని స్థానిక గరిడేపల్లి మండల ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జనిగల శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు గౌడ్, మేకపోతుల వీరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, మండల సీనియర్ నాయకులు తాళ్ల నరేష్, ఎస్టి మోర్చా నాయకులు రాజు నాయక్, ఎస్సీ మోర్చా నాయకులు ఎడవెల్లి బాటసారి, కుక్కడపు లక్ష్మయ్య, మండవ సత్యం తదితరులు పాల్గొనినారు.

# గణేష్ ఉత్సవాల్లో డీజే నిషేధం

**- పోలీస్ ఎస్ఐ రవీంద్ర కుమార్**



నేరేడుచర్ల, ఆగష్టు 25(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణ మండల కేంద్రంలో సోమవారం డీజే సౌండ్ బాక్సుల యజమానులకు గణేష్ ఉత్సవాల సందర్భముగా శాంతి భద్రతలను దృష్టి లో పెట్టుకొని ప్రభుత్వం నుండి మరియు పై అధికారుల నుండి గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్లు పెట్టకూడదని ఉత్తర్వులు ఉన్నాయి. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ పోలీస్ వారి సూచన గతంలో డీజే యొక్క యజమానులందరిని తహశీల్దార్ గముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. కొందరు డీజే యజమానులు గణేష్ ఉత్సవాలకు డీజే పెడతామని అడ్వాన్సు తీసుకున్నట్లుగా మా దృష్టికి వచ్చింది, కనుక ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి గణేష్ ఉత్సవాలను డీజే లు పెడితే వారిపై చట్టప్రకారం చర్య తీసుకోవడంతో పాటు, తాహసీల్దార్ నేరేడుచర్ల ముందు హాజరు పరిచి బైండ్వర్ చేయబడును. కనుక అందరూ డీజే యజమానులు పోలీసు వారికి సహకరించాలని కోరుచున్నాము. ఏ రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నేరేడుచెర్ల పిఎస్. వారు గణేష్ పండగ ఉత్సవ కమిటీనిర్వాహకులకు డిజె సౌండ్ యజమానులు పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

# భక్తుల సహకారంతో ఆలయాల అభివృద్ధి





గరిడేపల్లి ఆగస్టు 25 (నిజం చెపుతాం) భక్తుల సహకారంతో ఆలయాలు అభివృద్ధి చెందుతాయని పూజారి కృష్ణ శాస్త్రి అన్నారు. సోమవారం గరిడేపల్లి మండలంలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఆడబిడ్డలు తాటి వీణమాధురి విక్రాంత్ రెడ్డి దంపతులు, ఇంజం సుమలత రాకేష్ రెడ్డి దంపతులు స్థానిక అయోధ్య రామాలయంలో 50 వేల విలువ చేసే మూలవిరాట్లకు కిరీటాలు మరియు గర్భగుడికి స్టీల్ గేట్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు దేవాలయానికి అవసరమైనటువంటి వస్తువులను అందజేయాల్సిందిగా కోరారు. గ్రామస్తులు దాతలను అభినందించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కిరీటాలను ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎడవల్లి వెంకటరెడ్డి ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి పద్మ పుష్పలత రిత్విక్ రెడ్డి ఐరా రెడ్డి గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# 5వ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఆర్. వెంకట్ లక్ష్మి.



నేరేడుచర్ల ఆగష్టు 25(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల- ఐదోవ అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ ఆఫీసర్ ఆర్.వెంకటలక్ష్మి ,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి సోమవారంసందర్శించడం జరిగింది. గర్భవతులు ,బాలింతలు తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి సెంటరు పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గుడ్లు,ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం యొక్క సేవలు అందరికీ ప్రతినెల అందుతున్నాయని సక్రమంగా నడుస్తుందని లబ్ధిదారులు తెలియజేశారు. గర్భవతులు ,బాలింతలు తల్లులు సూపర్వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి అంగన్వాడి టీచర్ మచ్చ పుష్ప ఆయా పాల్గొన్నారు

# " గణేష్ నవరాత్రులు ప్రశాంతం వాతావరణంలో జరుపుకోవాలి

**- అర్బన్ ఎమ్మెల్యే "**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో ఇందూర్ నగరం హిమేశ్వర గణేష్ మండలి వారు పులాంగ్ చౌరస్తాలో నిర్వహించిన గణపతి ఆగమానం కార్యాక్రమానికిముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లు తెంచడానికి హిందువులు అంత ఏకం కావాలని,భారతీయుల్లో జాతీయ వాదాన్ని రగిలించడానికి ఆనాడు బలగంగాధర్ తిలక్ వినాయకచవితిని ప్రారంభించడం జరిగిందని అన్నారు.అనంతరం మొఘలుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని రక్షించడానికి హిందువులను ఒకటి చేయడానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారాని పేర్కొన్నారు.బలగంగాధర్ తిలక్ అయినా ఛత్రపతి శివాజీ మహారాజ్ కోరుకున్నట్లుగా హిందువులు అంత ఒకటి కావాలని,మన దేశం మీద, మన ధర్మం మీద దాడి జరిగితే హిందువులు అంత సంఘటీతంగా ఒక్కటై తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఇప్పటికి నిజాం వారసులు కొంత మంది మన ధర్మం పైన, మన గుడుల పైన, మన ఆడబిడ్డల పైన దాడులు చేస్తున్నారని,హిందువులు చూస్తూ ఊరుకోకుండా అందరం ఒక్కటై వారికీ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.మన ఐక్యత హిందూ ధర్మ సంస్కృతి,సంప్రదాయాలను బావి తరాలకు అందించాల్సిన బాధ్యత యువతపైన ఉందన్నారు కాబట్టి మన పండుగలను భక్తి శ్రద్దలతో నియమనిష్ఠలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేసారు.గణపతి ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలని మండపం నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,ఇందూరు సుధా, మఠం పవన్,పవన్ ముందడ,మరవర్ కృష్ణ,గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహదీక్షకు మద్దతు తెలిపిన వల్లపుమాధవరావు



శేరిలింగంపల్లి, ఆగస్టు 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన బిసి సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలియజేసిన జాతీయ బిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లపు మాధవరావు. సోమవారం రోజున జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సత్యాగ్రహ దీక్ష.42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసినారు. నగరం లోని ఇందిరా పార్కు దీక్ష చేయడం జరిగింది జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. బీసీలకు పార్టీ రిజర్వేషన్ కల్పించాలని వెనుకబడిన తరగతులు ప్రజలకు రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు స్థానిక సంస్థలలో ఎన్నికల్లో కంటే ముందు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు బీసీలను తొక్కే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు . ప్రయత్నం రాబోయే ప్రతి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు . బీసీలంతా ఐక్యము కావాలని గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సత్యాగ్రహదీక్ష కార్యక్రమం లో పాల్గొని మద్దతు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు తో పాటు, వివిధ డివిజన్ అధ్యక్షులు. కార్యదర్శులు . బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జే ఎన్ ఎఫ్ ఏ యు ప్రాంగణంలో ఏరులై పారుతున్న మద్యం...





గండిపేట్, ఆగస్టు 25 (నిజం చెపుతాం): మాసబ్ ట్యాంక్ జే ఎన్ ఎఫ్ ఏ యు ప్రాంగణంలో మద్యం ఏరులై పారుతుంది. గంజాయి గుప్పు మంటుంది. కళాశాల విద్యార్థులు మద్యాన్ని సేవించే తరగతులకు హాజరవుతున్నారు. పీకలదాకా మద్యాన్ని, గంజాయిని సేవించి తాగి తందనాలు ఆడుతున్నారు. తరగతిలో గంట ఆరుబయట ప్రాంగణంలో ఆరు గంటలు విద్యార్థులు మత్తులోనే ఉ ంటున్నారు. కళాశాల గేటు ముందే డబ్బాలలో లభించే సిగరెట్లు తాగుతూ తచ్చాడుతున్నారు. ఇటీవలే డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకున్న కళాశాలలో మళ్లీ మత్తు పానీయాల బాట పట్టారు. ఇది కేవలం కాగితాలకు సదస్సులు సమావేశాలకే పరిమితం అవుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయి తాగుతున్న విద్యార్థులపై కళాశాల ప్రత్యేక దృష్టి సారించిన ప్రయోజనం లేదన్న విషయం తేటతెల్లమవుతోంది. కళాశాలలో డ్రగ్స్ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు వైఫల్యం చెందడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో నాంపల్లి పోలీసులు మూడు రోజులపాటు కళాశాల ప్రాంగణంలోని సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. మూడు రోజులు ముమ్మర తనిఖీలు చేసిన ఎలాంటి ఆధారాలు లభించలేదు. నిత్యం కళాశాల ప్రాంగణంలో మద్యం బాటిల్లు లభిస్తుండటం ఉన్నతాధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం కళాశాల ఆవరణములో ఉన్నత విద్యా మండలి ప్రాంగణంలో అధిక మొత్తంలో మద్యం బాటిల్లు సిగిరెట్ లభించడం కలకలం రేపుతున్నాయి. ఈ విషయమై విసిని వివరణ కోరగా అలాంటిదేమీ లేదంటూనే ప్రాంగణంలో పడి ఉన్న మద్యం బాటిల్లను సిబ్బంది చేత తీసి వేయించడం గమనార్హం.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

లోకేశ్వరం,ఆగస్టు 24 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్ట పరిహారం అందించాలని సోమవారం లోకేశ్వర మండల భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో సర్వరాజ్ ఖాన్ కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రదాన కార్యదర్శి ఓడ్నాల మురళీ మరియు కొందాపురం రాజశేఖర్,మండల ఉపద్యక్షులు గొడిసెల సంతోష్ గౌడ్, ఎస్ టి మోర్చ గంజాల గంగాధర్, మండల కార్యవర్గ సభ్యులు ఆడె బలరాం, భూత గంగాధర్,నాయకులు భుమన్న,మహిళా మోర్చ సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు...

**- వ్యవసాయ అధికారి అరుణకుమారి...**

మాడ్గుల ఆగస్టు 25 ( నిజం చెపుతాం):రాష్ట్ర ప్రభుత్వం 2025-026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సన్న,చిన్న కారు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి బ్యాటరీ స్ప్రేర్లు190, తైవాన్ స్ప్రేయర్లు 30, ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లు రోట వేటర్లు10,కల్టివేటర్, డిస్క్ హారో,ఎంబి ప్లవ్,కేజీ వీల్స్12,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 02,బుష్ కట్టర్ 03,పవర్ టిల్లర్ 01,పవర్ వీడర్ 01, స్ట్రా బేలర్ 04, మేజ్ షెల్లర్,01 పైన తెలిపిన పనిముట్లు



మిషన్(ఎస్ఎంఏఎం) పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు 40 శాతం, ఇతరులకు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. కావలసిన రైతులు ఈనెల 30 వరకు సంబంధిత ఏఈఓ లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు





మాడ్గుల ఆగస్టు 25, (నిజం చెపుతాం) కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ ,మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి చంటిబాబు, నాయకులు గౌనిలాలయ గౌడ్, సత్తూరి వెంకటయ్య గౌడ్, సుధీర్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరుకోరు తిరుపతయ్య, పబ్బు శ్రీను, మహేందర్, కుమార్, కలకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ఆరు గ్యారంటీలను అమలు చెయ్యాలి

తలమడుగు ఆగస్టు 25( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ లను ఎటువంటి ఆంక్షలు లేకుండా తక్షణమే అమలు చెయ్యాలని బీజేపీ మండల అధ్యక్షులు నక్క ధనుంజయ్ డిమాండ్ చేశారు సోమవారం తలమడుగు మండల కేంద్రం లో ఆరు గ్యారంటీ లను అమలు చెయ్యాలని ఎమర్వో రాజ్ మోహన్ కు బీజేపీ మండల కమిటీ తరపున వినతి పత్రం అందించారు ఎన్నికల్లో గెలిచేందుకు అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక అమలు చెయ్యక పోవడం చాలా దారుణం వెంటనే మహిళలకు వృద్దులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వారికీ అమలు చెయ్యాలని అలాగే నూతన రేషన్ కార్డులను అర్హులు అయినా అందరికి ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల నాయకులు ప్రేమేందర్ రెడ్డి కైలాష్ దాతజీ




కిరణ్ దేవన్న బుజంగ్ రావ్ బోనగిరి స్వామి అన్నెలా లక్ష్మణ్ కిష్టు తదితరులు పాల్గొన్నారు

## యూరియా సరఫరా పెంచి కొరత నివారించాలి

**- ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు**

చింతకాని ఆగస్టు 25 నిజం చెపుతాం కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభ మవడంతో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా సరఫరా పెంచాలన్నారు. రామగుండం ఫ్యాక్టరీని తెరిచి ఎరువుల సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ



రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవింద్రబాబు, జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొండపర్తి బాలాజీ, కన్నెబోయిన నర్సింహారావు, గోగుల ఆది, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, కొల్లి రవి మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ తదితరులు పాల్గొన్నారు

## విద్య కొరకు - విద్యార్థికి బరోసా...

**- ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా పేద విద్యార్థికి 25 వేలు ఆర్థిక సాయం**

**- మదర్ తెరిసా చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి**

భద్రాచలం ఆగస్టు 25 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల యొక్క ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగాఇబ్బంది.పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏ.ఎస్.పి.విక్రాంత్ కుమార్ సింగ్ ఐ.పీ.ఎస్.చేతుల మీదుగా పేద విద్యార్థినికి 25000/- వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా.ఏ.ఎస్ పి. విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే పేద విద్యార్థిని ఉద్దేశించి ఏ.ఎస్.పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. విద్యుత్ తోనే విద్యార్థినికి బంగారు భవిష్యత్తు ఉ ంటుందని అన్నారు. బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్ష డాక్టర్ అవ్వాలనే ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.అలాగే పేద విద్యార్థిని చదువుకోసం 25000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఎల్ బి టి.పెయింట్స్ యజమానులు సెట్టి. వేణు రాజ్,వి.వి.సూర్య తేజ లను అభినందించారు.అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉ ండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో గత సంవత్సరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని దత్తత తీసుకొని మొదటి సంవత్సరంలో చదువుకు సంబంధించిన 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. మొదటి సంవత్సరంలో విద్యార్థిని ఛార్మిల కు బై పి సి లో 440 మార్కులకు 415 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చాటడం జరిగినది.అలాగే రెండవ సంవత్సరం కు కూడా ఆర్థిక సహాయం అందించాలని అడగగానే ముందుకు వచ్చివెంటనే స్పందించి ఎస్. ఎల్. బి.టి. పెయింట్స్ వారి సహకారంతో పేద విద్యార్థినికి 25000 వేల రూపాయలు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువు కోసం అందజేశామని తెలిపారు. విద్యార్థినికి డాక్టర్ అవ్వాలనే ఆకాంక్ష నెరవేరేవరకు విద్యార్థిని చదువు కోసం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన అలాగె ఎస్. ఎల్. బి. టి. పెయింట్స్ వారికి ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్టి వేణు రాజ్, వి. వి సూర్య తేజ , అబ్దుల్. ఓఫర్,వసుధ ఫౌండేషన్ నిర్వాహకులు రాజు ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, బాబాజీ , కోమటిరెడ్డి చైతన్య, జె.నాగరాజు బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ సమ్మె కేసు కొట్టివేత...

**- సీనియర్ అడ్వకేట్ కొడాలి శ్రీనివాస్..**

భద్రాచలం ఆగస్టు 25 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆర్టీసీ సంస్థ సంరక్షణ కోసం జరిగిన సమ్మె సందర్భంగా ఆర్టీసీ అవుట్ గేటు వద్ద పోలీసు విధులకు ఆటంకం పరిచారని,144 సెక్షన్ ను ఉల్లంగించి ప్రదర్శన చేశారని మరియు,ఐ.పీ సి.సెక్షన్ 188, 143, 149,341, 353 సెక్షన్ల క్రింద భద్రాచలం పట్టణ పోలీసు వారు 2019 సెప్టెంబర్ 4వ తేదీన సిపిఎం, సిపిఐ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు గడ్డం స్వామి, కే ప్రతాప్, ఎస్ కే అజీమ్, కవిత లపై కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో పోలీసు వారు చార్జి సీట్ వేసిన తర్వాత కోర్టులో విచారణ ప్రారంభమై ప్రాసిక్యూషన్ వారు కేసును నిరూపించని కారణంగా కేసు కొట్టివేస్తూ సోమవారం ది 25 -8 -20 25 భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి భవాని, తీర్పు



నివ్వడం జరిగింది. ఈ కేసులో సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ మరియు కె రాంబాబు ముద్దాయిల తరఫున వాదించడం జరిగింది. సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం

**- పర్యావరణాన్ని కాపాడుదాం**

**- సింగరేణీయులకు డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు విజ్ఞప్తి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ( నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉ




ద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొబ్బరి చిప్పల వేలం పాట రద్దు...



భద్రాచలం ఆగస్టు 25 (నిజం చెబుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో ఇటీవల జరిగిన కొబ్బరి చిప్పల వేలంపాటపై పలు విమర్శలు అనేక రూమర్సు వచ్చిన దృష్ట్యా ఆలయ చైర్మన్ స్పందించి అట్టి వేలం పాటను రద్దు పరుస్తూ కొత్తగా 30/ 8/25 శనివారం సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ వేలం పాటను ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి కల పాటదారులు ఎవరైనా భద్రాచల షిరిడి సాయిబాబా సేవాసమితి పేరుపై 40 వేల రూపాయలు డిపాజిట్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ భద్రాచలం శాఖలో డిడి తీసి ఆలయ షరతులకు లోబడి పాటలో పాల్గొనగలరని శనివారం ఉదయం 10 గంటల లోపు అట్టి దరఖాస్తును ఆలయంలో ఇవ్వగలరు. దరఖాస్తు ఇచ్చినవారు అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు వేలంపాటలో పాల్గొనగలరు.ఏ కారణం చేతనైనా చిప్పల వేలంపాటను కొనసాగించుటకు రద్దు పరచుటకు ఆలయ కమిటీ దేఇది నిర్ణయమని అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మణుగూరు జడ్పిటిసి బరిలో
# రాష్ట్ర కాంగ్రెస్ యువనేత షేక్ ఆరిఫ్ పాషా..

**- అధిష్టానం ఆ యువనేత వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం..**
**- జిల్లాలో మైనారిటీ బిడ్డకు అవకాశం ఇస్తారా..?**
**- పార్టీపరమైన బీసీ రిజర్వేషన్ లలో ఆరీఫ్ పాషా కు చోటు దక్కుతుందా..**
**- డి సి సి అధ్యక్షులు, మానుకోట ఎంపీ మరియు జిల్లా నాయకులు ఆయనకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం..**
**- రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన మంచి సుపరిచితులు..**
**- కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా విద్యార్థి సంఘ నాయకుడిగా**
**- రాష్ట్ర కాంగ్రెస్ యువనేత గా ఆరిఫ్ పాషా కు జడ్పిటిసి టికెట్ దక్కుతుందా..?**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరమైన 42% బీసీ రిజర్వేషన్ లో మైనారిటీ బిడ్డ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి షేక్ అరీఫ్ పాషా జడ్పిటిసి బరిలో నిలుస్తున్నట్లు బహిరంగంగా తెలిపార. స్థానిక ఎమ్మెల్యే కి కూడా తెలియజేసారు. రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మరియు డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య మరియు స్థానిక మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ మరియు మైనార్టీ అగ్ర నాయకులు అయన వైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం...జిల్లా మైనారిటీలకు నేటి వరకు ఎలాంటి పదవులు లేకపోవడంతో మైనారిటీ బిడ్డ మరియు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆరిఫ్ పాషా కు జడ్పిటిసి టికెట్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆరిఫ్ పాషా రాష్ట్ర నాయకులతో పాటు మంత్రివర్గ సభ్యులతో కూడా మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారు. అలాగే ప్రస్తుత తెలంగాణ మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కి, తెలంగాణ మంత్రి డాక్టర్ సీతక్కకి, ఎమ్మెల్సీ డాక్టర్ వెంకట్ బల్మూర్ ప్రధాన అనుచరులుగా పేరుపొందిన రాష్ట్ర కాంగ్రెస్ యువనేత షేక్ ఆరిఫ్ పాషా కు ప్రజల్లో మంచి పేరు ఉంది. విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత సమస్యల పై తనదైన శైలిలో పోరాటాలు చేసారు, జిల్లాలో ఎన్ ఎస్ యూ ఐ బలోపేతానికి కృషి చేసి నాటి ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ బలుమూరి చేత అభినందనలు పొంది ఆయన ప్రధాన అనుచరుడిగా ఏదిగారు. అలాగే గత కాలంలో పినపాక నియోజకవర్గంలో ఆయన ప్రజలకు వెన్ను దండగా ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమైపోయారు, ప్రజలే తన కుటుంబ సభ్యులు అంటూ ప్రతిక్షణం ప్రజల కోసమే తన జీవితం అంకితం చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని కూడా పలుమార్లు పలు సభల్లో కూడా తెలియజేశారు. పినపాక నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా యువనేత ఆరిఫ్ పాషాకు మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం, పార్టీకి ఆయన చేసిన సేవ అమోఘం..చిన్ననాటి నుండే రాజకీయాలు మరియు కాంగ్రెస్ పార్టీ అంటే ఇష్టం, అయితే రాజకీయాల్లో విద్యార్థి నాయకుడిగా మొదటి అడుగు పడింది ఎస్ ఎఫ్ ఐ లో తాను చదువుతున్న కాలేజ్ లో విద్యార్థులు పడుతున్న సమస్యల పై పోరాటం చేసి యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థులకు అండగా నిలిచి వారందరికీ నాయకుడయ్యారు.తర్వాత పినపాక నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షనిగా రాజకీయాల్లో మొదటి అడుగు వేశారు. జిల్లా అధికారులతో కలిసి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు కల్పించాలి అని గత ప్రభుత్వం పై పోరాటం చేశారు. ఉన్నత చదువులు చదువుకోవాలని ఆశ ఉన్న వారికి వారి వంతు ఆర్థిక సహాయాలు అందిస్తున్నారు..ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శి మరియు పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. కరోనా కష్ట కాలంలో సేవలు అందించినందుకు సీతక్క తో కరోనా కష్ట కాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బంది చూసి వారికి భోజన ఏర్పాట్లు మరియు పలువురికి ఆర్థిక సహాయాలు అందించారు, ముఖ్యంగా భద్రాద్రి పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు మరియు వలస కార్మికులను అక్కున చేర్చుకొని వారి అవసరాలు తీరుస్తూ వారిని వారి సొంత గ్రామాలు అయిన బీహార్, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలకు చేరవేర్చారు. ఎంతో మందికి ఆర్థిక సహాయాలు అందించారు తన తాత పేరు మీద ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి చదువుకుంటున్న పిల్లలకు మరియు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారికి సైతం ఆర్థిక సహాయాలు అందించారు..

# అంధకారంలో మణుగూరు మెయిన్ రోడ్
# - మున్సిపల్ నిర్లక్ష్యంపై రేణుక అక్షర మండలి ఆగ్రహం

**- వెలుగులేని మెయిన్ రోడ్‌శా % మున్సిపల్ అధికారుల వైఫల్యాన్ని ఎత్తిచూపిన మహిళా మండలి"**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మణుగూరు వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో దాడులు, చోరీల వంటి ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంది, దీనిపై ప్రజలు భయాందోళనలు గురి అవుతున్నారని రేణుక అక్షర మహిళ మండలి వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ మణుగూరు ప్రజలు స్థానికులు ఇబ్బందులు అనేక పడుతున్నారని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లుఫిర్యాదులను పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు చోట్ల ఆరోపణలు ఉన్నాయి. ప్రజా ధన దుర్వినియోగం చేస్తున్నానరని ప్రభుత్వం వీధి దీపాల ఏర్పాటుకు నిధులు వెచ్చిస్తుంటే, అధికారుల అసమర్థతతో లక్షలాది రూపాయలు వృథా అవుతున్నాయని, కొందరు జేబులు నింపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు ప్రజా దృష్టిలో ఉంచుకొని త్వరగా వీధి దీపాలను సరిచేయడానికి లేదా కొత్తవి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి.అని రేణుక అక్షరం మహిళా మండలి వారు ఘాటుగా హెచ్చరించారు కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండీ షబానా, కోరి శ్యామల, సౌజన్య, రేణుక, రమణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చర్లలో విద్యార్థి పోరుబాట యాత్ర ప్రారంభం



**- పోరుబాట యాత్రను ప్రారంభించిన పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.**
**- అబద్దాల పునాదులపై రేవంత్ పాలన**

భద్రాచలం ఆగస్టు 25 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: చర్ల మండలం:సంక్షోభంలో ఉన్న ప్రభుత్వ విద్యను గాడిన పెట్టే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ గ్రూప్ లో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో విద్యార్థి పోరుబాట యాత్రను వీడియోస్ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ బిగిపిడికిలి జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన విద్యార్థి పోరాట యాత్ర ప్రభుత్వ పాఠశాల, గిరిజన బాలికల వసతి గృహం, బాలుర ఆశ్రమ పాఠశాలలను జీబ్ జాత బృందం సందర్శించింది. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్ర శాంత్ అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మాదిరిగానే నేడు రేవంత్ రెడ్డి కూడా అబద్ధాల పునాదులపై పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ విద్యా సంక్షేమాన్ని మరిచి తన రాజకీయ మైలేజ్ మార్క్ కోసమే కొత్త విద్యా విధాన రూపకల్పన చేశారని. అందులో భాగంగానే న్యూ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ,స్కిల్ యూనివర్సిటీల పేరుతో ఒక్కొక్క పాఠశాలకు 200 కోట్లు కేటాయించామని రెండేళ్లు అయినా ఒక్క పునాదిరాయి కూడా వేయలేదని వారు విమర్శించారు. రాష్ట్రంలో విద్య కమిషన్ ఏర్పాటు పేరుతో రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి విద్యా కమిషన్ సూచించిన ఏ ఒక్క అంశాన్ని కూడా పరిష్కరించలేదని వారు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేకపోయినా, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని సూచించిన, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించిన ఏ ఒక్కటి కూడా పట్టింపు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను సుమారు పది లక్షల మంది విద్యార్థులకు 8600 కోట్ల రూపాయలు బకాయిలు నేటికీ చెల్లించకపోవడం అసమర్థ ప్రభుత్వానికి నిదర్శనం అనేవారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని కంప్యూటర్లు లేని పాఠశాలలు అనేకం ఉన్నాయని, 5000 పాఠశాలలో విద్యార్థి నేలకు టాయిలెట్ సౌకర్యం లేదని అంటే కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని వారు విమర్శించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మెనూ అమలు కావడం లేదని ప్రస్తుత ధర కనుగుణంగా మెనూ చార్జీలు రూపొందించలేకపోవడం అదేవిధంగా విద్యార్థులకు అందించే ఆహారానికి తగిన ప్రాతిపదికన కిరాణా సప్లై లేదని వారు తెలిపారు. తక్షణమే నూతన గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు.జీబు జాత డిమాండ్స్.చర్ల మండల విద్యా సంస్థల సందర్శన.చర్ల మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.బీసీ జనరల్ హాస్టలకి సొంత భవనం నిర్మించాలి.ఎస్టి బాలికల ఆశ్రమ పాఠశాలకు మరమ్మతులు చేయాలి లేదా నూతన భవనాన్ని నిర్మించాలి.ఈ కార్యక్రమంలో విద్యార్థి పోరు బాట యాత్ర బృందం సభ్యులు బి.సాయి రామ్ చరణ్,శ్రావణి,విష్ణు,సంధ్య,భార్గవి,పవన్ కళ్యాణ్,లోకేష్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణ సమస్యలపై
# బీజేపీ వినతిపత్రం.కుంజా ధర్మా తీవ్ర విమర్శలు



భద్రాచలం ఆగస్టు 25 ( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ప్రాథమిక వసతుల సమస్యలు తీవ్రమయ్యాయని మండల భారతీయ జనతా పార్టీ తరపునమండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారంస్థానిక తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో అశోక్ నగర్ కాలనీ, కొత్త కాలనీ,ఏ.ఎం.సి. కాలనీ వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ సక్రమంగా లేక మురుగునీరు వీధుల్లో నిల్వ అవుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అశోక్ నగర్ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ సమస్య వలన తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతోందని, విద్యార్థులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే పలు కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు జరగక దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని, శుభ్రత లోపం కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా,మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో భద్రాచలంలో పేదలకు 7,000 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశామని చెప్పినా, కనీసం 300 కూడా నిర్మించలేకపోయింది,కాంట్రాక్టర్ల బిల్లుల నిరసనలతో, అవినీతి మయమైన పాలనతో ఈ ప్రభుత్వం పూర్తిగా చచ్చుబడిపోయిందనిక్షేత్ర స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చేయలేకపోయింది అని తీవ్ర విమర్శలు చేశారు.బీజేపీ నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్.రావు,ఆవులసుబ్బారావు,వనమావెంకన్న దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడ సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, గార్లపాటి శ్రీనివాస్, లంకా జాన్సీ, పాండురంగా చారి, శేరు శ్రీనువాసు,యువమోర్చ నాయకులు ములిశెట్టి నిఖిల్,అన్నెం సాయి లక్ష్మణ్, అన్నెం హరీష్,ఇజ్జడా గిరీష్. పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల విద్యార్థులకు వీల్ చైర్స్ పంపిణీ



బోనకల్ ఆగస్టు 25,నిజం చెపుతాం బోనకల్ మండలంలోని నలుగురు దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం మండల వనరుల కేంద్రంలో ,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య సోమవారం పంపిణీ చేశారు.గత సంవత్సరం ఖమ్మంలో జరిగిన అలింకో క్యాంపు నందు గుర్తించిన విద్యార్థులకు ఈ పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముగ్గురు మానసిక వైకల్యం గల విద్యార్థులకు 15 వేల రూపాయల విలువ చేసే పరికరాలు, ఒక విద్యార్థికి వీల్ చైర్ పంపిణీ చేశారు. సందర్భంగా విద్యాశాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులు అలింకో క్యాంపు ద్వారా పరికరాల పంపిణీ పొందటం చాలా సంతోషకరమన్నారు. ఈ పరికరాలను ఉపయోగించుకొని వారు తగిన సామర్థ్యాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐ ఈ ఆర్ పి రేగళ్ల పుల్లారాణి ,ఎంఆర్ సి సిబ్బంది మల్లికార్జున్, నాగుల్ మీరా, సి ఆర్ పి మహబూబ్ పాషా,అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరా చేయాలి..

**- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏవో కు.. వినతిపత్రం..**

చర్ల ఆగస్టు 25 (నిజం చెపుతాం) మండలంలోని రైతులందరికీ ప్రభుత్వం యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎఓ.లావణ్య కు సోమవారం వినతి పత్రం అందజేసారు..బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అగ్రికల్చర్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో యూరియా కొరతపై ధర్నా నిర్వహించారు అగ్రికల్చర్ ఎఓ. లావణ్య వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెసు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిరైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెసు ప్రభుత్వం నట్టేట ముంచుతుంది ప్రభుత్వ ముందు చూపు లేకపోవడం వల్లన యూరియా సరఫరా సక్రమంగా జరగక పోవడంతో రైతులు రోడ్డుపైకి రావలసిన పరిస్థితి ఏర్పడింది పంటలు పండక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు కనీసం యూరియా కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది రైతుల పట్ల కాంగ్రెసు ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందిూ



# కౌజు పిట్టల పెంపకం, చేపల పెంపకం - ఆదాయ మార్గాల విస్తరణపై దృష్టి





**- జిల్లా కలెక్టర్, జితేష్ వి. పాటిల్**
**- మహిళా రైతుల కోసం కలెక్టర్ పిలుపు %-% 10 గుంటలలో కూరగాయల సాగు ప్రారంభించండి**
**- జిల్లాలో వెయ్యి మహిళా రైతులను గుర్తించనున్న కలెక్టర్**
**- ఆదాయ వనరుల విస్తరణకు కలెక్టర్ సూచనలు %-% మహిళా రైతులపై ప్రత్యేక దృష్టి**
**- భద్రాద్రి కొత్తగూడెంలో మహిళా రైతుల సాధికారతకు కలెక్టర్ ఆహ్వానం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఆగస్టు 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్ మరియు కూరగాయల తోటను సందర్శించినభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేశాగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి. పాటిల్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు.తదనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు.జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం మరియు కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు.తరువాత సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు మరియు సిసిలు పాల్గొన్నారు.

# రేషన్ షాపు ల బంద్ కు సిద్ధమైన రేషన్ డీలర్లు

**- వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ షాపు ల బంద్**
**- 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్లు**
**- గౌరవ వేతనం , కమిషన్ పెంపు కొరకు**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్టు 25(నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో వచ్చేనెల 5న రాష్ట్ర వ్యాప్త రేషన్ డీలర్లు సమ్మె, గౌరవ వేతనం , కమిషన్ పెంపు కొరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కీ రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన 5000 రూ.ల గౌరవ వేతనం,300 రూ. కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో ప్రధాన డీలర్ల సమస్యలు రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్నినిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి.దుమ్ము, దూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి.బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి.రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30000 చెల్లించాలి. గత 10 సం.లుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి.గోదాముల నుండి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల(లారీని తూకం వేసే విదంగా)ద్వారా రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగంణంలో శాశ్వత ప్రతిపదికన వే-బ్రిడ్జిలు ఏర్పాటు చేయలి. పోర్టుబిలిటీ సిస్టం వచ్చినందున రేషన్ కార్డుల బైఫర్గెషన్ విదానాన్ని నిలుపుదల చేసి, కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి. అత్యవసరమయితే గ్రామీణ ప్రాంతాల్లో 800 కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 1200 కార్డులకు పైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే బైఫర్గెషన్ చేయాలి. కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్రేషియా అందించాలి.ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చేపట్టే మా ఆథరైజేషన్ రిణీవల్స్ ను ఎలాంటి రిణీవల్స్ లేకుండా శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి. గోదాముల నుండి రేషన్ దుకాణాలకు చేర్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున,తరుగుదల క్రింద 2% బియ్యం కోటాను అదనంగా అందించాలి.రేషన్ దుకాణాల యెక్క అద్దె ను ప్రభుత్వమే భరించాలి. ఏ నెల కమీషన్ ను ఆ నెలలోనే ఇవ్వగలరు.(2, 3 నెలలుగా కమీషన్ రావాలి. కాని రావడం లేదు). హైద్రాబాద్ నగరంలో రేషన్ భవన్ నిర్మాణానికి 1000 చ.గ.ల స్థలం కేటాయించాలి.రేషన్ డీలర్లలలో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వుకే శేఖర్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం ముత్తయ్య , జిల్లా కోశాధికారి బానోత్ బాలు, గౌరవ సలహాదారుడు జి హేమచందర్ , టేకులపల్లి మండల అధ్యక్షులు ఆంగోత్ సంతులాల్ , జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్ , జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ భాగ్యమ్మ , డీలర్లు పి రాణి , కే పద్మ , అనంతరాములు , ఎస్ రాణి , వెంకటేశ్వర్లు , పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం





ఇచ్చోడ ఆగస్టు 25,(నిజం చెపుతా%శీ%) ఇచ్చోడ మండల కేంద్రంలో నీ అరుణోదయ మండల సమైక్య సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. సోమవారం ఏపిఎం జగదీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద వికలాంగుల సంఘాలు మరియు 60 సంవత్సరాలు పైబడినా వృద్ధాప్య మహిళలను కిశోర బాలికలు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలను మహిళ సంఘాలలో చేర్పించాలని అదేవిధంగా విద్య రాణి వారికి విద్యను నేర్పిస్తామని ప్రభుత్వం చెప్పిన విధంగా మహిళ సంఘాలలో అక్షర వికాస మార్గదర్శిని ఉల్లాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.అదేవిధంగా బ్యాంక్ కేజీ రుణాలపై రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో ఉత్తమ అవార్డు గ్రహీత పొందిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ కడదారపు భాస్కర్ ను మండల సమైక్య అధ్యక్షురాల చేతి మీద ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు మల్లయ్య, మాధవ్, జ్ఞానేశ్వర్, వెంకమ్మ సుజాత శకుంతల సునీత మైమున్ బి, వివో ఏలు బార్కుంట సుభాష్ రవీందర్ సింగ్ సంతోష్ ,వనిత, నికిత, అనిత మండల అధ్యక్షురాలు శ్యామల ,రుందన , బర్కుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా పులిపాటి పాపారావు





**- హైదరాబాద్ వేదికగా తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్ అసోసియేషన్ సమావేశం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు,: ఆగస్టు 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెస్ట్ మారేడుపల్లి లోని తెలుగు స్టూడియోలో ఆదివారం తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్ అసోసియేషన్ సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో భద్రాద్రి జిల్లా మణుగూరు కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పులిపాటి పాపారావును తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని 33 జిల్లాల నుండి యూట్యూబ్ న్యూస్ చానల్ సీఈఓలు, ప్రతినిధులు భారీగా హాజరయ్యారు. పులిపాటి పాపారావు మాట్లాడుతూ..అసోసియేషన్ ద్వారా జర్నలిస్టులకు కావాల్సిన రక్షణ, యూట్యూబ్ న్యూస్ రంగం లో అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ వంటి కీలక అంశాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జయ గణేష్,ఉపాధ్యక్షులు ఫస్టియోద్దిన్, కల్పన,ప్రధాన కార్యదర్శ పి. శ్రీనివాస్, ఆ ట్రెజరర్ రాంటెకి. శ్రీనివాన్, కార్యదర్శి కొమరయ్య, నర్సింహరెడ్డి, సహయకార్యదర్శి . కర్రె.నరేందర్,సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్,గౌరవ సలహదారులు ఎం డి గౌస్ పాషా, పి శ్రీకాంత్, కార్య వర్గం సభ్యులు హబిల్ పాష తదితరులు పాల్గొన్నారు...

# అఖండ" భక్త జన సమూహం మధ్యన "జ్యోతి " ముగింపు

**- నెల రోజుల పాటు వైభవం సాగిన శబరి మాత అఖండ జ్యోతి**
**- ఆధ్యాత్మిక కేంద్రం గా వెలసిన కజ్జర్ల గ్రామం**
**- జిల్లా నలుమూలల నుండి శబరమ్మా భక్తుల రాక**
**- చివరి రోజున జన సంద్రం గా మారిన కజ్జర్ల గ్రామం**



తలమడుగు ఆగస్టు 26( నిజం చెపుతాం ప్రతినిధి ) : గత నెల రోజుల నుండి వైభవం సాగిన శబరి మాత అఖండ జ్యోతి సోమవారం తో ముగిసింది అఖండ జ్యోతి చివరి రోజున కజ్జర్ల గ్రామం జన సంద్రం గా మారింది ఎక్కడ చూసిన అమ్మ వారి భక్తులే ఎక్కడ విన్న శబరమ్మా నామ స్మరనే అత్యంత వైభవం గా రోజు పూజది కార్యక్రమలు భజన సంకీర్తనలు నిత్య అన్నదానలతో ఆధ్యాత్మిక కేంద్రం గా మారింది కజ్జర్ల గ్రామం ఊరు ఊరంతా కులం మతం బేధం లేకుండా ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనియా సంఘటన జరగకుండా అమ్మ వారి మీద ప్రేమ తో భక్తితో స్వచ్ఛందంగా సేవలు చేశారు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరు సమానమై శబరమ్మా సన్నిధి లో మెలిగారు చివరి రోజున పలువురు ప్రముఖులు అమ్మ వారి నీ దర్శించుకొని పూజాలు నిర్వహించారు శబరి మాత ఆలయ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువత కలసి కట్టుగా ఈ కార్యక్రమన్ని నిర్వహించారు నెల రోజుల పాటు పూజలు అందుకున్న జ్యోతి నీ వచ్చే సంవత్సరం అఖండ జ్యోతి కోసం కనుగుట్ట గ్రామ శబరి మాత భక్తులకు అప్పాజెప్పారు. ఈ కార్యక్రమం లో శబరి మాత ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకులు ధర్నా...



ఇచ్చోడ ఆగస్టు 25,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ మహా ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లు 420 హామీ ల పైన ఇచ్చోడ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొల్లూరి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలను ఇచ్చి గద్దెనెక్కింది అని ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఎ ఒక్క హామీని కూడా అమలు చేయ్యక పోగా అబద్ధపు మాటలతో, ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తుంది అని అన్నారు మరియు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 15000 రూపాయల నష్టపరిహారం చెల్లించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్పెషల్ గా భీమా పథకాన్ని వేంటనే రైతులకు అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వేంటనేఅమలు చేయ్యాలి అని ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపఅధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం

**- పర్యావరణం ను పరిరక్షిద్దాం ..**
**- పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, ఆగస్టు 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను వివేకానంద నగర్ లో పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ కార్యలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించి, పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రజలకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని , ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలు పంపీణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని, మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండలాని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కాలనీ వాసులు ప్రతి ఒక్కరు సమాజ హితం మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.వినాయక ప్రతిమలను చేసేది మట్టితో అలకరించేది ఆకులతో, పూజించేది పూలతో ,నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు, ప్రకృతి మన సనాతన సంస్కృతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఏం డి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్ రావు,ఆనంద్, సిపిఎం శోభన్, అశోక్ రెడ్డి , కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పలుమార్లు తనిఖీల వెనుక మర్మమేమిటి?





మాడ్గుల ఆగస్టు 25 (నిజం చెపుతాం):మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల ఇన్ చార్జి విద్యాధికారి సర్దార్ నాయక్ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటి వరకు పదేపదే ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు మండల ప్రజలు,విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, పలువురు పలు రకాలుగా చర్చిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.మండలంలో సుమారు 30 నుండి 35 ప్రాథమిక పాఠశాలలు ఉండగా,మూడు ప్రైవేటు ఉన్నత పాఠశాలలు,ఆరు ప్రాథమిక ప్రైవేట్ పాఠశాలలు ఉన్నప్పటికీ వాటిని ఏనాడు పర్యవేక్షించని మండల విద్యాధికారి ముమ్మాటికీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేయడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకోవడం కస మెరుపు.మండలంలో ప్రైవేటు పాఠశాలలలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, గైడ్స్ యూనిఫామ్స్,నోటు పుస్తకాలు,ఇతర వస్తువులు నిబంధనలకు విరుద్ధంగా అమ్మినప్పటికీ ఆ పాఠశాలలను పర్యవేక్షించని చర్యలు తీసుకోవలసిన ఆయన ఆ పాఠశాలల వైపు కన్నెత్తి చూడని అధికారి కస్తూర్బా విద్యాలయాన్ని పలుమార్లు తనిఖీ చేయడం పట్ల మతలబ్ ఏమిటని మండల ప్రజలు ఆరోపించడం గమనార్హ.

# పనుల జాతర లో పలు శంకుస్థాపన కార్యక్రమాలు చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

అడవిదేవులపల్లి:ఆగస్టు25(నిజం న్యూస్) ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండలం వ్యాప్తంగా బంగారుకుంట తండా వద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం అడవిదేవులపల్లి, మొల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరంఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇలా అనేక సంక్షేమాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు అందుకుంటుంది అని అన్నారు.అలాగే మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కావున ప్రతీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం అని అన్నారు.ఈ



కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రామావత్ బాలు నాయక్,బండి నాగేశ్వరరావు, కంచు కొమ్మల శ్రీనివాస్,పసుపులేటి శ్రీనివాస్,పసుపులేటి అజయ్,మున్నా వెంకటేశ్వర్లు,అన్నబోయిన మల్లికార్జున్, జాజం వినయ్,కుర్ర అశోక్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గోపిరెడ్డి నగర్ లో కొత్త గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక

కోదాడ, ఆగస్టు 25 ( నిజం చెపుతాం) గోపిరెడ్డి నగర్ వినాయక మండపం వద్ద గోపిరెడ్డి నగర్ భక్తులంతా కూడా సమావేశమై కొత్త గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా రెడ్డి మల్ల వెంకటరెడ్డి ఉపాధ్యక్షులుగా రావెళ్ల కృష్ణారావు ప్రధాన కార్యదర్శిగా బాడిచే రామారావు కోశాధికారి అంచూరి వెంక రెడ్డి గ ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీతో పాటుగా గౌరవ సలహాదారులుగా మధిర మహానంది రెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి కావూరి వెంకటేశ్వరరావు, పుప్పాల కృష్ణమూర్తి, మందడపు బాబురావు సరదాగండ్ల బాబు గౌరవ సలహాదారులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సభ్యులుగా 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది వారు తేరాల వెంకటేశ్వర్లు, సుబ్బారావు గారు కంజుల మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అమర్ నాయిని కమలాకర్, గాయం బ్రహ్మానంద రెడ్డి, పొనగండ్ల నారాయణరెడ్డి, తోటపల్లి శ్రీనివాస రెడ్డి, పొనగండ్ల రామిరెడ్డి గోలి నాగరాజు, పిండిప్రోలు శ్రీనివాస్, జారుగండ్ల రాజశేఖర్, జెట్టి లచ్చిరెడ్డి, ఏళ్ల శ్రీనివాసులు ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుంది ఈ కమిటీ వారి



ఆధ్వర్యంలో గోపిరెడ్డి నగర్ భక్తులందరి సహాయ సహకారాలతోటి ప్రతి కార్యక్రమం నిర్వహించాలని మన గోపిరెడ్డి నగర్ లో గణేష్ కార్యక్రమం తో పాటుగా శ్రీరామనవమి కార్యక్రమం కూడా నిర్వహించాలని చెప్పి సమావేశంలో తీర్మానించడం జరిగింది. గోపిరెడ్డి నగర్ భక్తులంతా కూడా గణేష్ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని చందాలు చెల్లించి గణేష్ ఉత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పి గణేష్ నగర్ భక్తులను కోరడం జరిగింది.

# పల్లెల్లో ప్రజా సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..?





### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్

యాదగిరిగుట్ట,ఆగస్టు25(నిజంచెపుతాం) పల్లెల్లో ప్రజా సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం బీజేపీ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ ఆధ్వర్యంలో మాసాయిపేట గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కనీస సదుపాయాలు లేవని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉ ందన్నారు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యనారాయణ,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్,నాయకులు శ్రీనివాస్ గౌడ్,మహేష్ గౌడ్,నారాయణ, గోపగాని ప్రసాద్ గౌడ్, రమేష్, సత్యనారాయణ,నేరెళ్ళ సంతోష్ శ్రవణ్, కట్కం మనోహర్ ,శ్యామ్,రాజు,నవీన్, బూత్ అధ్యక్షులు విక్రమ్, శేఖర్, బండకింది సాయి,నగేష్, నవీన్,బాలచారి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కుంగ్ ఫు,కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

చౌటుప్పల్,ఆగస్టు25 (నిజం చెపుతాం): విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన శారీరక దృఢత్వం, మనోధైర్యం,మేధస్సు తమకు తాము రక్షించుకోడానికి దోహదపడుతుందని కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి అన్నారు.హైదరాబాదులో జరిగిన26వ జాతీయ స్థాయి కుంగ్ఫూ కరాటే పోటీలలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచినట్లు పతకాలు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు.సోమవారం పాఠశాల ఆవరణంలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారం వెండి బ్రాంచ్ పథకాలను విద్యార్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు వి.రమేష్ గౌడ్,శిక్షకులు వి.అనిల్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### %-% కమిషనర్ భావన

కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి): పౌరుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులందరూ చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు. సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు జరిగిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా 22కిపైగా అర్జీలు స్వీకరించారు. వీటిలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ సంబంధిత సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. ప్రజల సమస్యలను విని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో



అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ డా.పృథ్వీచరణ్, మేనేజర్ సీతారాం, టిపిఆర్ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి హామీ ప్రకారం ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

### - సబ్ సెంటర్ డ్యూటీలు రద్దు చేయాలి.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 25(నిజం చెపుతాం)సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని,సబ్ సెంటర్ డ్యూటీలు రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటి యు) రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని,వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేశారని నేటికి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయలేదని విమర్శించారు. ఒక వైపు ఆశాలకు అదనపు పని భారం మోపుతూ జాబ్ చాట్ లో లేని అనేక పనులు బలవంతంగా చేపిస్తూ ఆశలను పని ఒత్తిడికి గురిచేస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆశా వర్కర్లకు 62 ఏళ్ల వరకు పని భద్రత కల్పిస్తూ,రిటైర్మెంట్ తర్వాత లక్షా యాభై వేల గ్రాట్యూటీ ఇస్తూ,నూటా ఎనభై రోజుల(6 నెలలు) పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారన్నారు. మరి మన రాష్ట్రంలో కూడా అదే పని చేస్తున్న ఆశా



వర్కర్లకు ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,ఏఎన్సి టార్గెట్లను రద్దు చేయాలని,సబ్ సెంటర్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనోహర్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ, కసగోని లలిత,జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష,కోశాధికారి పుష్ప,మోటకొండూరు పి.హెచ్.సి నాయకురాలు సీస కవిత,అర్బన్ పి.హెచ్.సి జమున,నర్సమ్మ, ల్లేశ్వరి,అరుణ,సుజాత,పావని,సౌభాగ్య,శోభ,కలమ్మ,హేమలత,బాలమ ణి,అరుణ,రమ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - హామీల అమలుకై కలెక్టరేట్ ఎదుట ధర్నా



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)ఆగస్ట్ 25: – రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు రజకులకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని కోరుతూ సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తరతరాలుగా వెనుకబడి ఉన్న రజక వృత్తిదారులకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను, డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉ మ్మడి తూర్పుగోదావరి జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడుతూ ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివించినా సరైన ఉద్యోగ అవకాశాలు లేవన్నారు. అందువల్ల ఆసుపత్రి, రైల్వే, ఆర్టీసీ, పోలీస్ శాఖలలో రజకులకు కేటాయించిన పోస్టులను వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వృత్తి ద్వారా 50 ఏళ్లకే అనారోగ్యానికి గురై బాధపడుతున్నామని ఆ వృత్తిదారులకు పింఛను సదుపాయం కల్పించాలన్నారు. పిఠాపురం అగ్రహారంలో ఉన్న ధోబీఘాట్లో తరతరాలుగా వృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్నామని అది శిధిలావస్థకు చేరిందని తక్షణమే మరమ్మత్తులు నిమిత్తం నిధులు కేటాయించాలని రాజు డిమాండ్ చేశారు. రజక వృత్తి చెరువులపై హక్కు, ఆదరణ ద్వారా అధునాతన పరికరాలు ఇస్తామని వాగ్దానం చేసి హామీలు అమలు పరచకుండా కాలయాపన కూటమి ప్రభుత్వం చేస్తుందని కోనేటి అన్నారు. రజకులకు ఇచ్చిన హామీలలో 250 యూనిట్లు ఉచిత కరెంటు, రజకులకు శాశ్వత నివాస ధ్రువ పత్రాలు, వృత్తిదారులకు ఐదు లక్షల రుణం ఇచ్చి దానిపై 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోనేటి రాజు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార విభాగంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారులు సిహెచ్ శ్రీనివాస, కొడమంచిలి అప్పన్న, దమరసింగు దుర్గ సామంతకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి...

తుర్కపల్లి, ఆగష్టు 25(నిజం చెపుతాం) : విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన సోమవారం తుర్కపల్లి మండలం నాగయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు ఎల్లమైన బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా తన పాడి గేదెలను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో పొలం ప్రక్కన గల ట్రాన్స్ఫార్మర్స్ వద్ద ఉన్న పచ్చిక గడ్డిని మేస్తుండగా కరెంట్



షాక్ కొట్టి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయాడు.రోజుకు సుమారు 6 లీటర్ల పాలు ఇచ్చే లక్ష రూపాయల విలువగల పాడిగేదే మృతిచెందడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.తమ జీవనోపాధి దెబ్బతిన్నదని ప్రభుత్వం, అధికారులు, పాలకులు తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కు 55 అర్జీలు

**- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జి.బిందు మాదవ్.**
**- పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి- జిల్లా ఎస్పీ**



కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి):సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 55 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు. వాటిలో 15 పిర్యాదులు సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు – 18 మరియు ఇతర సమస్యలు–22 వున్నవి.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రాష్ట్ర ర్యాంకులతో మొదటి ప్రయత్నంలోనే శ్యామ్ విద్యార్థులు...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు)ఆగస్టు 25:–ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2025 ఫలితాల్లో కాకినాడ శ్యామ్ ఇనిస్ట్యూట్ లో శిక్షణ పొందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు డైరెక్టర్ జి శ్యామ్ తెలిపారు. డీఎస్సీ శిక్షణను ప్రారంభించిన మొదటి ప్రయత్నంలోనే వివిధ విభాగాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు మరియు జిల్లా ఫస్ట్ ర్యాంకులతో సంచలన విజయాలను సాధించారని ఆయన వివరించారు. విద్యార్థులను సోమవారం ప్రత్యేకంగా శ్యామ్ అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో 75 శాతం పైగా విద్యార్థులు విజయం సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంతటి అద్భుత విజయాలను సాధించిన అభ్యర్థులకు శ్యామ్ ప్రత్యేకంగా అభివృద్ధి తెలియజేస్తూ భవిష్యత్తులో సమాజానికి మీ వంతు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ విజయ సాధనలో తమ వంతు కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందాలను శ్యామ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆరు స్టేట్ ర్యాంకులు తో పాటు స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో జిల్లా టాప్ ర్యాంకుల్లో పదిమంది అభ్యర్థులు విజయం సాధించారని శ్యామ్ వివరించారు .ఎస్ జి టి విభాగంలో జిల్లా టాప్ ర్యాంకులు సాధించిన తొమ్మిది మంది అభ్యర్థుల వివరాలను కూడా శ్యామ్ వివరించారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా శ్యామ్ ఇనిస్టిట్యూట్లో ఉచిత ఆన్లైన్ శిక్షణ పొందిన 260 మందికి గాను 63 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ విభాగాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు కూడా సాధించడం జరిగిందని శ్యామ్ వివరించారు. స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన బి హరీష్, బి దిలేష్ ,వి రమ్యశ్రీ ,డి బాలు నాయక్ ,ఎం డేనియల్ కుమార్, సిహెచ్ భవాని వారిలో ఉన్నారని వివరించారు. అదే విధంగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో జిల్లా పేపర్ ర్యాంకులతో విజయనగరం జిల్లా ఫస్ట్ ర్యాంక్ కే శ్రీకాంత్, గుంటూరు జిల్లా ఫస్ట్ ర్యాంకు జి వి ఎస్ సరళాదేవి ,కర్నూలు జిల్లా 2 ర్యాంక్ వి కోదండ రాముడు, శ్రీకాకుళం జిల్లా 3 ర్యాంక్ బి హరీష్ ,అనంతపురం జిల్లా 3 ర్యాంక్ బి జ్యోతి ,విశాఖ జిల్లా 3 ర్యాంక్ కె రాజు నాగేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా 5ర్యాంక్ టి దుర్గాప్రసాద్ ,కడప జిల్లా 5 ర్యాంక్ టి సత్యనారాయణ, చిత్తూరు జిల్లా 7ర్యాంకు పి బాల మహేష్, తూర్పుగోదావరి జిల్లా 9 ర్యాంకు బి దేవి మణికంఠ ఉన్నారని వివరించారు అదేవిధంగా ఎస్ జి టి విభాగంలో నెల్లూరు జిల్లా ఫస్ట్




ర్యాంక్ ఎస్.కె నయాబ్ రసూల్, అనంతపురం జిల్లా ఫస్ట్ ర్యాంక్ సిహెచ్ దివ్యశ్రీ ,కడప జిల్లా 2 ర్యాంకు ఎస్కే మోహుతాజ్,విశాఖ జిల్లా 3ర్యాంకు కే శ్రీదేవి, శ్రీకాకుళం జిల్లా 4 ర్యాంక్ ఎం అనురాధ ,కృష్ణా జిల్లా 4 ర్యాంకు ఎల్ నాగసాయి లక్ష్మీ, విజయనగరం జిల్లా 5 ర్యాంకు కే తులసి ,ప్రకాశం జిల్లా 8 ర్యాంక్ ఆర్ రవీంద్ర, కర్నూలు జిల్లా 8 ర్యాంకు ఎన్ పెద్ద సుబ్బ లక్ష్మయ్య సాధించారని శ్యామ్ వివరించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి) పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి మీద ఉందని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జల కాలుష్యం నివారణ కొరకు ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు మట్టి వినాయక ప్రతిమలను, వినాయక వ్రత కథ పుస్తకాన్ని పంపిణీ చేశారు. ధరిత్రి రక్షిత సమితి అధ్యక్షురాలు,సిమకుర్తి సురేఖ మాట్లాడుతూ సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా అందరూ తీసుకోవాలని అన్నారు. న్యాయవాదులంతా మట్టి గణపతిని పూజించి అందరికీ ఆదర్శంగా నిలవాలి అన్నారు. గత మూడేళ్ల నుంచి బార్ అసోసియేషన్ న్యాయవాదులకి మట్టి వినాయక ప్రతిమలను అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదుల ఉత్సాహంగా పాల్గొని అందరికీ వినాయక ప్రతిమలను అందజేశారు. కార్యదర్శి చెక్కపల్లి చంటి, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నరహరిశెట్టి రవికృష్ణ, కమిటీ సభ్యులతోపాటు ధరిత్రి రక్షిత సమితిసెక్రటరీ ,కొమిరిశెట్టి నరసింగ రావు ట్రెజరర్,సిమకుర్తి మురళీకృష్ణ సభ్యులు,కృష్ణకుమార్ (బాబీ ), మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 631 అర్జీలు..

**-జిల్లా కలెక్టర్ షణ్మోహన్**





కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కార్యక్రమంలో అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, జీజీహెచ్ ఎస్డీసీ ఎన్.శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి విన్నపాలను అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 631అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారుపరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మళ్లీ మళ్లీ దరఖాస్తులు నమోదు అవుతున్న అంశాలపట్ల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘుసంస్కర్త మండల్‌కు ఘన నివాళి



మచిలీపట్నం, ఆగస్టు 25,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. సంఘుసంస్కర్త,బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వర ప్రసాద్ మండల్ 107 వ జయంతి వేడుకలు మచిలీపట్నంలో ఘనంగా నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ,నేడు వివిధ రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందటానికి బిందేశ్వర ప్రసాద్ మండల్ ప్రధాన కారకులు అని కొనియాడారు.దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా,సామాజికంగా బాగా వెనుకబడి ఉన్నారని చెప్పారు.దేశమంతటా విస్తృతంగా పర్యటించి,బిసిల స్థితి గతులను తెలుసుకొని ఆనాడు కేంద్ర ప్రభుత్వం కు ఒక నివేదిక ఇచ్చారని చెప్పారు.జనాభా లెక్కల ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని కోరారని చెప్పారు.ఆయన కృషి ఫలితంగానే ఎంతో మంది బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగ గలిగారని చెప్పారు.ఆయన ఎప్పుడూ చిరస్మరణీయులని అభినందించారు.తొలుత మండల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు సేకుబోయిన సుబ్రహ్మణ్యం,బోగిరెడ్డి దుర్గా ప్రసాద్, రాధా కృష్ణ,అన్సారీ,గోపి,బోయిన రమేష్,రామ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

**- ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ చెల్లించాలి**
**- ఏపీ జేఏసీ కాకినాడ జిల్లా శాఖ కార్యదర్శి పసుపులేటి వెంకటకృష్ణ డిమాండ్**





కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి)సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం కే రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఏపీ ఆర్టీఏ జిల్లా గౌరవ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు ఐతావత్తులో రామేశ్వరరావు ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఉన్నటువంటి సంకీర్ణ ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యల పట్ల చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయి. 2019 నుంచి పెన్షనర్ల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు ఒక ప్రభుత్వం మీద మరొక ప్రభుత్వం ఆరోపణ చేస్తూ సమస్యల్ని పక్కదారి పట్టిస్తున్నారు తప్ప సమస్యలకు పరిష్కారంగా రావలసిన పి ఆర్ సి డి ఎ గ్రాడ్యుటి మొదలైన బకాయిలు చెల్లించడంలో చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు అన్నారు. ధర్నాకి మద్దతుగా పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఓ ఎన్జీవో అసోసియేషన్ మరియు జేఏసీ సెక్రటరీ పసుపులేటి వెంకట కృష్ణ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో ప్రధా చీఫ్ సెక్రటరీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నాయకత్వంతో సమస్యలపై చర్చించారు కానీ తగిన నిర్ణయాలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు ప్రభుత్వం నుండి కూడా ఎటువంటి స్పందన రాకపోవడం చాలా దురదృష్టం అన్నారు భవిష్యత్తులో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ఐక్యంగా జిల్లా రాష్ట్ర కేంద్రాల్లో మరిన్ని పోరాటాలు చేసి మనకు రావాల్సిన ఆర్థిక రాయితీల్ని రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఆర్టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈపీఎస్ పెన్షనర్లు 80 లక్షల మంది ఉన్నారన్నారు వీరందరికీ కనీస పెన్షన్ 9000 చెల్లించాలని గత 12 సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నది అని విమర్శించారు. ముఖ్యంగా వీరందరి నుండి సుమారు 10 కోట్ల రూపాయలు పీఎఫ్ చందా రూపంలో కార్పస్పెండ్ లో జమ చేయబడి ఉంది. ఈ మొత్తం పైన ప్రతి ఆట 60 వేల కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో జమ కాపాడుతున్నది కానీ కేంద్రం 14 వేల కోట్ల రూపాయలు మాత్రమే పై వారందరికీ పెన్షన్ రూపంలో చెల్లిస్తున్నారు మిగిలిన 46 వేల కోట్ల రూపాయలు తిరిగి ఈపీఎఫ్ ఫోన్ విధులకు జమకాబడుతున్నాయి. వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్పస్ బండ నుండి ఈపీఎస్ పెన్షన్ లందరికీ కనీస పెన్షన్ 5000 రూపాయలు చెల్లించవచ్చు కానీ నిధుల లేమి పేరుతో కుంటి సాకులు చెబుతూ తప్పించుకుంటుంది అని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలని మరిచి ఉద్యోగులని ఉపాధ్యాయులని పెన్షనర్లని నిర్లక్ష్యం చేస్తూ వారి సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు . ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎంబీబీఎస్ స్వామి ప్రధాన కార్యదర్శి రామారావు జిల్లా గౌరవ అధ్యక్షులు అప్పారావు అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎస్ ఎన్ శాస్త్రి జిల్లా కార్యదర్శి నూకరాజు ఏపీ జెఎసి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ చైర్మన్ ఆచంట రామారాయుడు అలాగే మరొక మాజీ చైర్మన్ బూరిగ ఆశీర్వాదం పోస్టల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు త్వరగా సూర్యారావు యుటిఎఫ్ పెన్షనర్స్ కన్వీనర్ యోగ అప్పారావు ఏపీ ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు కర్రీ బాబురావు రెడ్డి ఎంవి రమణ జార్జ్ బర్న బస్సు రాందాసు వీరబాబు శ్రీనివాసు కోరమండల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జ్యోతుల నాగమహేశ్వరరావు సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ పెన్షన్ అసోసియేషన్ నాయకులు రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు పి రమణ ఏపీ ఆర్టీఏ నాయకులు మోహన మురళి నూక రామకృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు నగర కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లా వెంకటరమణ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ నగర కన్వీనర్ పలివెల వీరబాబు పాల్గొని ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 60 మంది పెన్షనర్లు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. అనంతరం వచ్చినవారికి అభినందనలు తెలియజేస్తూ ఈఎస్ఎన్ రెడ్డి వందన సమర్పణతో ధర్నా కార్యక్రమాన్ని ముగించారు.

# కాకినాడ సిటీ. కాకినాడ మెయిన్ రోడ్డు వినాయకుని గుడి వద్ద ఘనంగా కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారం..




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 25 :– సోమవారం ఉదయం కాకినాడ మెయిన్ రోడ్డు లో ఎంతో ప్రసిద్ధి చెందిన వినాయకుని ఆలయం కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశానుసారం తొలత కార్యవర్గ సభ్యులు చే దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణి కుమార్ మరియు ఆలయ ఈవో వీరభద్రరావు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ గా జి. చిట్టిబాబు, నెంబర్లుగా పోలిపల్లి జగన్, %వీజజ% శ్రీనివాసరావు, %ఎ% శ్రీదేవి, %చీ% వెంకటలక్ష్మి, పందిరి సూర్యకుమారి, నరం శ్రీనివాసరావు, పేరూరి మాధవ మహాలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బచ్చు శేఖర్, పసుపులేటి వెంకటేశ్వరరావు, గుజ్జు బాబు, బిజెపి నాయకులు మాల కొండయ్య, గోపిశెట్టి బూరయ్య మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పవన్ స్ఫూర్తితో మట్టి ప్రతిమల పంపిణీ



కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు అడబాల ట్రస్ట్ నిర్వాహకులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవన అన్న క్యాంటీన్ వద్ద అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వీటిని నిమజ్జనం చేస్తే జలచరాలు చనిపోతాయన్నారు. పవన్ కళ్యాణ్ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని చేసిన సూచనల మేరకు మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, ఉంగరాల సుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి



**-ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

యాదగిరిగుట్ట,ఆగస్టు25 (నిజంచెపుతాం) రైతులు సేంద్రియ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో పీస్ సంస్థఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అజీవ మహిళ రైతు ఉత్పత్తి దారుల కంపినీ లిమిటెడ్ 8వ సర్వ సభ్య సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. రసాయన ఎరువుల వాడకం పెరిగిపోవడంతో భూసారం దెబ్బతింటుందని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మన పూర్వీకులు రైతులంతా కెమికల్ వ్యవసాయం కాకుండా ప్రకృతి ఆచరించిన సేంద్రియ వ్యవసాయాన్ని అనుసరించాలని తెలిపారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ పంట పండిచాలని కోరుతూ,మహిళలు అన్ని రంగాల తో పాటు వ్యవసాయ రంగంలో కూడా రాణించాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చైతన్య రెడ్డి, ఏ డి ఏ శాంతి నిర్మల, పీస్ సంస్థడైరెక్టర్ నిమ్మయ,ఆజీవ మహిళా రైతు ఉత్పత్తిదారుల పాలకవర్గ సభ్యులు, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో మీరే కమాండర్లు

వైసీపీ పునాదులను క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయడంపై ఆ పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీయాలని పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులకు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లేళ్ళ అప్పిరెడ్డి, పూడి శ్రీహరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం. మనోహర్ రెడ్డి వంటి పలువురు కీలక నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో పార్టీకి ప్రధాన కార్యదర్శులే కమాండర్ల వంటి వారని అభివర్ణించారు. పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని ఒక సవాలుగా స్వీకరించి, తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆయన కోరారు. వైసీపీ ఎప్పుడూ ప్రజాపక్షమే అనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు.మండల స్థాయి నుంచి బలమైన నాయకత్వం ఉంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని, వారి గొంతుకగా మారి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. మనమంతా ఒక బలమైన వ్యవస్థగా రూపుదిద్దుకోవాలని... ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.

# విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలి







**- కాకినాడ జిల్లా విద్యారంగ సమస్యలకు కేంద్ర బిందువు.**

కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి): విద్యారంగంలో నా సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చెరువు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 1500 మందితో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీకాంత్, ఎం గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం చూస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అందని దాక్షగా తయారయిందని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల విద్య మొత్తం కేంద్రీకరణ, కాషాయీకరణ, ప్రైవేటీకరణ అవుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోని పూర్తిగా అమలు చేయనటువంటి నూతన జాతీయ విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో అమలు చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యారంగాన్ని సమూలంగా మార్పులు చేస్తామని, చెప్పినటువంటి ప్రభుత్వం, నేడు ఎటువంటి మార్పులు లేకుండా గత ప్రభుత్వం చేసిన విధానాల్ని కుటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి 6400 కోట్ల రూపాయలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. దీనివల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో చదువుకున్న వారికి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం వేయక, విద్యార్థులను పరీక్షలు రాయినివ్వకుండా, విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గత ప్రభుత్వం చేసిన పద్ధతుల్ని ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ అధికారులోకీ వస్తే సంక్షేమ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పినటువంటి ఈ ప్రభుత్వం ఈ రోజు సంక్షేమ హాస్టల్లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని, శాశ్వత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉంటూ అరకోర సౌకర్యాలతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని 2018లో ఇచ్చిన మెనూనే, నేటికీ అమలు చేయాలని చెప్పేటువంటి ఈ ప్రభుత్వం, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం దుర్మార్గం అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను 3000 రూపాయలకు పెంచాలని, విద్యార్థులకు ఇచ్చే కాస్మో టిక్ చార్జీలు ప్రతి నెల ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరి జిల్లాలు అంటే అభివృద్ధికి నిలయంగా ఉంటాయని రాష్ట్రమంతా అనుకుంటారు. కానీ నేడు కాకినాడ జిల్లాలో విద్యా రంగ సమస్యలకు కేంద్ర బిందువుగా కాకినాడ జిల్లా ఉందని విమర్శించారు. కాకినాడ జిల్లాలో గొల్లప్రోలు, ఉప్పాడ కొత్తపల్లి, ప్రత్తిపాడు, కోటనందూరు మండలాల్లో జూనియర్ కళాశాలకు భవనాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టల్ కు శాశ్వత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉంటూ బిక్కుబిక్కుమంటు విద్యార్థులు చదువులు కొనసాగుతున్నాయని విమర్శించారు. కాకినాడ నడబోడ్డున ఉన్నటువంటి అంబేద్కర్ హాస్టల్ ను గత మూడు సంవత్సరాల నుండి నూతన భవనం నిర్మిస్తున్నామని చెప్పి, నేటికీ భవనం పూర్తయిన ప్రారంభించకుండా జిల్లా అధికారులు ఇతర కార్యక్రమాలకు ఉపయోగించుకోవడానికి పనిచేస్తున్నటువంటి అంబేద్కర్ హాస్టల్ విద్యార్థులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా అక్షయపాత్ర, అల్లూరి సీతారామరాజు ఏజెన్సీల ద్వారా పాఠశాలకు అందిస్తున్న భోజనం నాసిరకంగా ఉంటుందని, నాణ్యత లేని భోజనాన్ని పెడుతున్నారు. భోజనం బాగోక విద్యార్థులు భోజనం చేయకుండా ఉన్నా సరే అధికారులు ఆ సంస్థలను మార్చకుండా వాటిని కొనసాగించడం వెనక ఉన్న ఆంతర్యం చెప్పాలని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా ఏ స్కూల్ కీ ఆ స్కూల్ లోనే మధ్యాహ్నం భోజన పథకాన్ని వేడివేడిగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో హాస్టల్లో కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలని, జిల్లావ్యాప్తంగా నాడు, నేడు లో ఇచ్చిన ఆర్వో వాటర్ ప్లాంట్లు పనిచేయడం లేదు, ఆర్వో వాటర్ ప్లాంట్లు పనిచేయక విద్యాసంస్థల్లో మంచినీరు ఉండడం లేదు. కావున ఆర్వో వాటర్ ప్లాంట్ లను రిపేర్లు చేసి మంచినీరు ఏర్పాటు చేయాలి. సుమారు కాకినాడ జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్లో కళాశాలలో విద్యాసంస్థల్లో ఉన్న 54 సమస్యలను గుర్తించి వినతి పత్రం రాయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పాఠశాల, కళాశాల, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధర్నా కీ స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా గారు ధర్నా వద్దకు వచ్చి సమ్యసలు విని గురువారం నాడు విద్యాశాఖ అధికారులు అందరితో కలిపి జాయింట్ సమావేశం వేస్తాం అనీ హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, సాహిత్ , వాసుదేవ్, నాగరాజు,మణికంఠ, ఉదయ్ కుమార్, జయ రాము, సత్యం, చిన్ని, గోపాలకృష్ణ, రవి, నాని, కాకినాడ నగర నాయకులు, వివిధ కళాశాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం



కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి):వినాయక చవితి పండుగ సందర్భంగాస్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రజలకు మట్టి వినాయక విగ్రహాల ను పంపిణీ చేసారు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూవినాయక చవిత ఉత్సవాలకు దేశం యావత్తు సిద్ధమవుతోందని, పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమిదని అన్నారు,మట్టి గణపతి పూజ శ్రేష్ఠమని రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పేరిస్ విగ్రహాలు వద్దని అన్నారు.హిందూ సమాజంలో ప్రకృతిని (పంచభూతాలు, జీవరాశులు) ఆరాధించడం ఒక ముఖ్యమైన సంప్రదాయమని, భూమి, నీరు, ఆకాశం, గాలి, అగ్ని అనే పంచభూతాలను అలాగే మారేడు, వేప, తులసి, ఆవు వంటి ప్రకృతిలోని జీవరాశులను కూడా ఆరాధిస్తామని,ఈ ఆరాధనా సంప్రదాయం, ప్రకృతిని గౌరవించి, రక్షించాలనే ఒక భావనను తెలియజేస్తుందని తెలిపారు.పండుగలు, ఉత్సవాల సమయంలో శబ్ద, వాయు, జల కాలుష్యాలు పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని,పట్టణాల్లో ప్రారంభమైన ఈ అలవాటు, పచ్చని గ్రామాల్లోకి కూడా వ్యాపించి, గ్రామాలను కాలుష్య కేంద్రాలుగా మారుస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు.కాబట్టి వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాం అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా.శ్రీవల్లి డా.మాధురి అనిల్ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన చవితి ఉత్సవాల సమితి ప్రతినిధులు



కాకినాడ, ఆగస్టు 25 (నిజం ప్రతినిధి): ఈనెల 27 నుంచి చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సమితి అధ్యక్షులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, కార్యదర్శి శ్రీ చిట్నీడి శ్రీనివాస్, తోపాటు సమితి ప్రతినిధులు జి వి ఎస్ శర్మ, కందాల రవీంద్రనాథ్, గోడి వెంకట్ ,చెక్క రమేష్, గాదే శివరామకృష్ణ ఈరోజు జిల్లా సూపర్ ఇన్ టెండెన్ట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్ ను కలిశారుచవితి ఉత్సవాలు ,సెప్టెంబరు 6,7 తారీఖుల్లో జిల్లాలో జరిగిన సామూహిక నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ యంత్రాంగం నుంచి చేపట్టవలసిన కొన్ని సూచనలు ప్రతిపాదనలు వినతి పత్రం ఇచ్చి చర్చించడం జరిగింది.అనుమతించిన కాకినాడ (అర్బన్) లో జగన్నాథపురం రెండు బ్రిడ్జిల నడుమ వినాయక సాగర్ ప్రాంగణం గా పిలవబడుతున్న ప్రాంతం వద్ద, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జెట్టి ప్రాంతం వద్ద ,కాకినాడ (రూరల్ )సూర్యాపేట బీచ్ వద్ద మినహా మరి ఎక్కడ నిమజ్జనోత్సవం అనుమతించరాదు.చవితి వేడుకల సందర్భంగా పందిళ్ళ వద్ద ఎటువంటి శాంతి భద్రతల సమస్య తెలెత్తకుండా చర్యలు తీసుకోవాలి . నగరంలో అదేవిధంగా కాకినాడ రూరల్ లో రాత్రివేళ గస్తీని ముఖ్యంగా పందిళ్ల వద్ద గస్తీని పెంచాలి.జిల్లాలో నిమజ్జనోత్సవం జరుగు రెండు రోజులు అనగా సెప్టెంబర్ 6 మరియు 7 తేదీలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. పందిరి నిర్వాహకులను గణేశ భక్తులను చిన్న చిన్న కారణాలతో స్టేషన్లకు పిలిపించి వేధించకుండా స్టేషన్ స్థాయి సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వాలి. 37 సంవత్సరాలుగా నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరంలో అదేవిధంగా కాకినాడ రూరల్ లో బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు. ఈ సంవత్సరం కూడా అవసరమైన మేరకు నిమజ్జన ప్రాంతాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి.

# ఎమ్మెల్యే నానాజీని సత్కరించిన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) ఆగస్టు 25 :- రమణయ్యపేటలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేసినందుకు కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీని రమణయ్యపేట గ్రామ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్ల బట్టి ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తున్న తమ హయాంలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతించడం పట్ల ఎమ్మెల్యేను కొనియాడారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతులకు కృషిచేసిన ఎన్డీఏ నాయకులు తాటికాయల వీరబాబు, రాయుడు అనిల్, యాదగిరి సత్యనారాయణ, కుడిపూడి బాలాజీల కృషిని అభినందించారు. త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమణయ్యపేట ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఇండియన్ నాయకులు పాల్గొన్నారు.

